




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 28 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 312 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఎన్డీయే గూటికి నితీష్ కుమార్



# కుల గణనకు వేళాయె!

- రాష్ట్రంలో కులాలవారీ లెక్క తీసేందుకు సర్కారు సిద్ధం
- అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ ఆదేశం
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే తీర్మానం దిశగా అడుగులు
- న్యాయ సలహాతో పకడ్బందీగా ముందుకెళ్లాలని నిర్ణయం
- ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోనూ తేలనున్న ఉప కులాలు.. వాటి జనాభా
- 1931లో నిజాం పాలనలో గణాంకాలు.. మళ్లీ ఇప్పుడే



**హైదరాబాద్, జనవరి 27**

ఎన్నికల ప్రచార సమయంలో హామీ ఇచ్చినట్లు.. కుల గణనకు కాంగ్రెస్ సర్కారు సిద్ధమైంది. రాష్ట్రంలో త్వరలో కుల గణన చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖలపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా.. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం కుల గణన నిర్ణయానికి కట్టుబడి ఉందని, ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రణాళికను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ప్రభుత్వం సూచించినట్టు తెలుస్తోంది. ఇందుకు ఎదురయ్యే ఇబ్బందులు, తలెత్తే సమస్యలు సహా అన్ని వివరాలను బడ్జెట్ సమావేశాల్లోపు అందజేయాలని నిర్దేశించినట్లు సమాచారం. బడ్జెట్ సమావేశాల్లోనే కుల గణన అంశాన్ని ప్రస్తావించి.. ఆ మేరకు తీర్మానం ప్రవేశపెట్టనున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. కాగా, దేశవ్యాప్తంగా వివిధ సామాజిక వర్గాల వారీగా ఎన్ని కులాలు ఉన్నాయి!? వాటి

మిగతా 2లో



# జాతరకు ఇంకా 25 రోజుల సమయం మాత్రమే..

- సమయం దగ్గర పడుతుండడంతో ఏర్పాట్లు ముమ్మరం చేయాలన్న మంత్రి
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న తొలి జాతర సమ్మక్క సారలమ్మ

**ములుగు జిల్లా జనవరి 27:**

మేడారం మహాజాతరకు కేవలం 25 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. జాతరకు నెల రోజుల ముందు నుండే భక్తులు బారులు తీరుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జాతర ఏర్పాట్లలో మరింత స్పీడు పెంచింది. ఈ నెల 31వ తేదీ లోపు అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు డెడ్ లైన్

మిగతా 2లో

# ఎమ్మెల్సీలుగా కోదండరాంరెడ్డి , అమీర్ అలీఖాన్

ఉత్తర్వులు జారీచేసిన గవర్నర్



**హైదరాబాద్, జనవరి 27**

గవర్నర్ కోటాలో ప్రొఫెసర్ ఎం కోదండరాంరెడ్డి, అమీర్ అలీఖాన్‌ను గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఎమ్మెల్సీలుగా ప్రకటించారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఈ ఇద్దరిని ఎమ్మెల్సీలుగా ప్రతిపాదించిన సంగతి తెలిసిందే.

# ఫిబ్రవరిలో శ్రీవారి ఆలయంలో విశేష పర్వదినాలు



**తిరుమల,**

నిత్యకళ్యాణం పచ్చతోరణంగా భాసిల్లుతున్న తిరుమల పుణ్యక్షేత్రంలో ఫిబ్రవరి నెలలో జరుగు విశేష పర్వదినాలు ఇలా ఉన్నాయి. ఫిబ్రవరి 9 న శ్రీపురందరదాసుల ఆరాధన మహోత్సవాలు, 14న వసంత పంచమి, 16న రథసప్తమి, 19న తిరుక్కచినంబి శాత్తుమొర, 20న భీష్మ ఏకాదశి, 21న శ్రీకులశేఖరాళ్వార్ వర్ష తిరునక్షత్రం, 24న కుమారధార తీర్థముక్కోటి, మాఘపౌర్ణమి గరుడసేవ తదితర పర్వదినాలను టిటిడి వైభవంగా నిర్వహించనుంది.




# పిల్ల పెండ్లికి తులం బంగారం

- కళ్యాణమస్తు, షాదీముబారక్‌లో నగదుతో పాటే
- బడ్జెట్‌ను రూపొందించాలని రేవంత్‌రెడ్డి ఆదేశం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలన్నీ ఒకే ప్రాంగణంలో
- నియోజకవర్గ కేంద్రాల్లో స్థలాల్ని అన్వేషించండి
- డైట్, కాస్మెటిక్ చార్జీలను పెండింగ్‌లో పెట్టొద్దు
- బీసీ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లో లబ్ధిదారుల పెంపు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల సమీక్షలో సీఎం

**హైదరాబాద్, జనవరి 27**

కల్యాణమస్తు, షాదీముబారక్ పథకాల్లో భాగంగా రాష్ట్రంలో పెళ్లిళ్లు చేసుకునే ఆడబిడ్డలకు ఇకపై ఇందిరమ్మ కానుకగా తులం బంగారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు బడ్జెట్‌ను రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి

మిగతా 2లో



# ఫిబ్రవరిలో పెరగనున్న ఉష్ణోగ్రతలు

2

# కుటుంబ తగాదాల్లో ఇద్దరి దారుణహత్య




మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 27: కుటుంబ కలహాల కారణంగా తండ్రి, మామపై విచక్షణారహితంగా దాడి చేసి ఇనుప రాడ్డుతో అతి కిరాతకంగా కొట్టి చంపాడో దుండగుడు. హైదరాబాద్ మైలార్‌దేవ్‌పల్లి పీఎస్ పరిధిలో శనివారం ఈ ఘటన చోటుచేసుకున్నది. రాజేంద్రనగర్ సర్కిల్ బాబుల్‌రెడ్డినగర్‌లో లక్ష్మీనారాయణ (55)కుటుంబంతో జీవిస్తున్నాడు. అతడి కుమారుడు రాకేశ్ (24) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల లక్ష్మీనారాయణ తన ఇంటిని అమ్మకానికి పెట్టగా, ఒక పార్టీ వచ్చి టోకెన్ డబ్బు చెల్లించింది. అప్పటి నుంచి ఇంట్లో తండ్రీకొడుకుల నడుమ తరచూ గోడవలు జరుగుతున్నాయి. శనివారం సాయంత్రం మరోసారి గొడవ జరిగింది. ఈ సమయంలో ఆగ్రహంతో తండ్రి లక్ష్మీనారాయణపై రాకేశ్ విచక్షణారహితంగా దాడి చేశాడు. వారించబోయిన మామ శ్రీనివాస్ (60)పైనా దాడికి పాల్పడ్డాడు. పోలీసులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌ను ఉస్మానియాకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందా రు.

## జాతరకు ఇంకా 25 రోజుల సమయం మాత్రమే

మొదటిపేజీ తరువాయి

విధించారు.ఫిబ్రవరి 21 నుండి 24వ తేదీవరకు మేడారం మహాజాతర నిర్వహిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న ఈ జాతరను రాష్ట్ర ప్రభుత్వం కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి ఏర్పాట్లు చేస్తోంది.ఈసారి జాతరకు ఆరు రాష్ట్రాల నుండి కోటి 50 లక్షల మంది భక్తులు తరలివస్తారని అంచనాలు వేస్తున్నారు.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌర్యాలు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.వరంగల్ జిల్లాకు చెందిన ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క – కొండా సురేఖ జాతర నిర్వహణ బాధ్యతలు వారి భుజాల పై వేసుకున్నారు.ఇదే ములుగు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్క మేడారంలోనే తిష్ట వేశారు.. అన్నీ తానై జాతర అభివృద్ధి పనులను చక్కదిద్దుతున్నారు.గత జాతర అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తు తను కూడా తల్లుల సేవలో తరిస్తున్నారు..

## ఫిబ్రవరిలో పెరగనున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, జనవరి 27

వచ్చే నెల రెండోవారం నాటికి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న ఒక ప్రకటనలో తెలిపారు. శీతాకాలం ముగింపు దశకు రావడంతో చలి తీవ్రత క్రమంగా తగ్గుతుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి మొదటి వారం వరకు చలి గాలులు వీస్తాయని, రెండో వారంలో ఉదయం వేడిగాలులు, సాయంత్రం చలిగాలులు వీస్తాయని తెలిపారు.

అదేనెల మూడోవారంలో మళ్లీ చలి పెరుగుతుందని, నాలుగో వారంలో ఎండల తీవ్రత మొదలవుతుందని తెలిపారు. ఫిబ్రవరి నెలలో ఎలాంటి వర్షపాతం నమోదయ్యే అవకాశాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం ఏప్రిల్ వరకు కొనసాగుతుందని, ఉష్ణోగ్రతలు పెరిగిన తర్వాత ఏమైనా మార్పులు చోటుచేసుకుంటే మార్చిలో వర్షాలు కురిసే అవకాశాలున్నట్టు డైరెక్టర్ నాగరత్న తెలిపారు.

## కాళేశ్వరంపై నిపుణుల కమిటీ

**కేంద్ర జల సంఘం, నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ, రాష్ట్రంలోని సాగునీటి శాఖ ఇంజనీర్లతో ఏర్పాటు**

**నీటిపారుదల శాఖపై సమీక్షలో సీఎం రేవంత్**

హైదరాబాద్, జనవరి 27 కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నాణ్యతపై నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. బ్యారేజీల పటిష్ఠత, కుంగిపోయిన పిల్లర్ల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో లోతుగా, సంపూర్ణంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగానే ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సచివాలయంలో శనివారం ఆయన నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. కేంద్ర జల సంఘం, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణులతోపాటు రాష్ట్రంలోని ఇరిగేషన్ ఇంజనీర్లతో ఈ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం నిర్దేశించారు. రెండు, మూడు రోజుల్లోనే వీరందరితో మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలని, తనతోపాటు ఇరిగేషన్ మంత్రి కూడా ఆ సమావేశంలో పాల్గొంటామని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించి కుంగిన పిల్లర్లను రిపేర్లు చేయిస్తే సరిపోతుందా.. లేదా ఉన్నవి తొలగించి కొత్తవి కట్టాలా!? కొన్నింటిని రిపేర్లు చేసి మరి కొన్నింటిని కొత్తగా నిర్మిస్తే సరిపోతుందా!? తదితర అంశాలపై ఈ కమిటీతో సమగ్రంగా అధ్యయనం చేయిస్తామని తెలిపారు. "గతంలో అధికారంలో ఉన్న వాళ్లు చేసిన తప్పులతో ఇప్పటికే తెలంగాణకు భారీ నష్టం వాటిల్లింది. లక్షన్నర కోట్లతో చేపట్టిన భారీ ప్రాజెక్టు రిపేర్లకు ఎనిమిది, పది వేల కోట్లు అవసరమైతే ఆలోచించవద్దు. హడావుడి చేసి మరోసారి తప్పులకు తావు ఇవ్వొద్దు. సాంకేతికంగా అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకొని.. తదుపరి మరమ్మతులపై నిర్ణయం తీసుకోవాలి" అని అధికారులకు నిర్దేశించారు.

కృష్ణా ప్రాజెక్టులపై అఖిలపక్షం

కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి వాటాలు, కృష్ణా ప్రాజెక్టులపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇప్పటిదాకా కృష్ణా జలాలకు సంబంధించి జరిగిన సమావేశాలు, వాటిలో తీసుకున్న నిర్ణయాలు, ఒప్పందాలన్నింటిపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి, అఖిలపక్ష సమావేశంలో చర్చిద్దామని తెలిపారు. "ఉమ్మడి రాష్ట్రానికి బచావత్ ట్రైబ్యునల్ 811 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయిస్తే.. వాటిలో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు ఇవ్వడానికి ఎందుకు అంగీకరించారు? గతంలో అధికారంలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలకు కారకులెవరు? అనే అంశాలను తెలంగాణ ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం ఉంది" అని తేల్చి చెప్పారు.

# కుల గణనకు వేళాయె!

మొదటిపేజీ తరువాయి

ఉప కులాలు ఎన్ని!? వాటిలో ఉన్న మొత్తం జనాభా ఎంత!? అన్న దానికి ఇప్పటికీ స్పష్టమైన గణాంకాలేవీ లేవు. ఈ నేపథ్యంలో, బీసీల సంఖ్య తేల్చడమే లక్ష్యంగా కుల గణనకు బిహార్ శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.దీనికి అత్యున్నత న్యాయస్థానం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో, ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాలు కుల గణనకు ముందుకొచ్చాయి. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కూడా తాము అధికారంలోకి వస్తే కుల గణన జరుపుతామని హామీ ఇచ్చింది. కర్ణాటక, తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల ఎన్నికల సమయంలో ఈ అంశాన్నే ప్రముఖంగా ప్రస్తావించింది. కర్ణాటకలో ఇప్పటికే ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రారంభమవ్వగా.. తాజాగా తెలంగాణ ప్రభుత్వం కూడా కుల గణనకు పచ్చజెండా ఊపింది. కులాలు.. వాటిలో ఉప కులాలు.. మొత్తం జనాభా తదితర వివరాలను ఈ ప్రక్రియలో నమోదు చేస్తారు. నిజానికి, కుల గణనకు ఇప్పటికీ 1931 గణాంకాలపైనే ఆధారపడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం వరకూ ఇవే ఆధారం. అప్పట్లో హైదరాబాద్ రాష్ట్రంగా ఉండగా.. కులాలవారీగా జనాభా ఎంతో తేల్చారు. 1931 తర్వాత మళ్లీ ఇప్పుడే కులగణనపై అడుగులు ముందుకు పడుతున్నాయి.

**తెలంగాణ సమగ్ర కుటుంబ సర్వేలోనూ..**

తెలంగాణ ఏర్పడిన తర్వాత అప్పటి ప్రభుత్వం 2014 ఆగస్టు 19న 'సమగ్ర కుటుంబ సర్వే' నిర్వహించిన విషయం తెలిసిందే. అందులో రాష్ట్రంలో ఉన్న మొత్తం కుటుంబాలు, జనాభా లెక్కలను పూర్తిస్థాయిలో తేల్చారు. కానీ, కులాల విషయంలో స్పష్టత రాలేదు. ఇందుకు కారణం.. కులాల స్థానంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ అనే వివరాలను మాత్రమే నమోదు చేయడమే. ఎస్సీలు 18 శాతం, ఎస్టీలు 10, ఓసీలు 21 శాతం ఉండగా, బీసీలు 51 శాతం ఉన్నట్టు అందులో గుర్తించారు. అసలు సర్వే వివరాలను కూడా అప్పటి ప్రభుత్వం ప్రకటించలేదు. ఇక, జనాభా లెక్కల్లో కూడా ఎస్సీ, ఎస్టీల జనాభా ఎంతనే వివరాలు నమోదవుతున్నాయి తప్పితే వాటిలోనూ ఉప కులాలు ఏవీ? వాటి జనాభా ఎంతనే వివరాలు నమోదు కావడం లేదు. ఇప్పుడు కుల గణనతో అన్ని కులాల్లోనూ ఉప కులాలు, వాటి జనభాకు సంబంధించిన పూర్తి వివరాలు బయటకు రానున్నాయి. తద్వారా, రిజర్వేషన్లతోపాటు ఆయా కులాల అభ్యున్నతికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వాలకు అవకాశం చిక్కుతుంది.

**న్యాయ సలహా తీసుకుని ముందుకు..**

కుల గణన.. ఆ వివరాల వెల్లడి అంత ఈజీ కాదు. బిహార్లో కుల గణన వివరాలు వెల్లడించిన తర్వాత అక్కడి ప్రభుత్వం తీవ్ర ఆరోపణలు ఎదుర్కోవాల్సి వచ్చింది. పలు వివరాల్లో ప్రభుత్వానికి అనువుగా ఉండే అంశాలు, కులాల లెక్కలను మాత్రమే వెల్లడించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దాంతో ఆ విషయం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఈ నేపథ్యంలో, ఇప్పటికే కుల గణన చేపట్టిన పలు రాష్ట్రాలు అవలంభించిన విధానాలు, ప్రక్రియ పూర్తయిన తరువాత వచ్చిన ఇబ్బందులు, బిహార్ సర్కారు సుప్రీం కోర్టుకు వెళ్లడానికి కారణాలను బేరీజు వేయాలని తెలంగాణ సర్కారు భావిస్తోంది. అందుకే, న్యాయ సలహాలు తీసుకుని పకడ్బందీగా వ్యవహరించాలని నిర్ణయించింది.

# పిల్ల పెండ్లికి తులం బంగారం

మొదటిపేజీ తరువాయి

అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖలపై మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ కానుకగా తులం బంగారాన్ని అందిస్తామని పేర్కొన్నారు. మరోవైపు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలన్నీ ఒకేచోట ఉండేలా ఇంటిగ్రేటెడ్ హబ్‌గా ఏర్పాటుచేయాలని సీఎం నిర్ణయించారు. ఇందుకోసం నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేడెట్ హబ్‌ను నిర్మించేందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని సంక్షేమ గురుకులాలు ఒకేచోట ఉంటే.. వాటి నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ మరింత మెరుగ్గా ఉంటుందని, ఎక్కువ మంది విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదువుకోవడం ద్వారా వారిలో ప్రతిభాపాటవాలు, పోటీతత్వం పెరుగుతాయని సీఎం అభిప్రాయపడ్డారు. నియోజకవర్గ కేంద్రాల్లో ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణానికి సరిపడా స్థలాలను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. ఒకవేళ నియోజకవర్గ కేంద్రాల్లో వీటి ఏర్పాటుకు వీలుకాకుంటే.. అదే సెగ్మెంట్లోని మరో పట్టణం లేదా మండల కేంద్రాలను ఎంచుకోవాలని సూచించారు.

ఇప్పటికే 20 ఎకరాలకు పైగా విస్తీర్ణమున్న స్కూల్ ప్రాంగణాల్లో మిగతా భవనాలు నిర్మించి హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాలనూ పరిశీలించాలన్నారు. ఈ ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎసఆర్) కింద కార్పొరేట్ సంస్థలు, కంపెనీల సహకారం తీసుకోవాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఇచ్చే దుప్పట్లు, పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాల కోసం సీఎసఆర్ నిధులను సమీకరించాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాలలకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సీఎం ఆదేశించారు. సొంత భవనాలను నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, యుద్ధ ప్రాతిపదికన భవనాల నిర్మాణానికి సరిపడా స్థలాలను గుర్తించాలన్నారు. ఒక్కో స్కూల్ నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందనే విషయాన్ని కూడా అంచనా వేసి, బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మెటిక్ చార్జీలు, వంట బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. గ్రీన్ చానల్ విధానంలో వాటి చెల్లింపులు చేయాలని ఆదేశించారు. దీంతో పాటు పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు అంశాన్ని అధ్యయనం చేయాలన్నారు. విదేశాల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు అందిస్తున్న మహాత్మ జ్యోతిభాపూలే ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ పథకాన్ని కూడా మరింత సమర్థంగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ పథకం కింద ప్రస్తుతం అందిస్తున్న దాని కంటే ఎక్కువ మంది అర్హులైన విద్యార్థులకు మేలు జరిగేలా చూడాలన్నారు. విదేశీ వర్సిటీల ర్యాంకింగ్స్ ఆధారంగా టాప్ వర్సిటీలను గుర్తించి.. ఫ్రేమ్‌వర్క్ తయారుచేయాలని, వాటిల్లో మన విద్యార్థులకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు.

# ఎన్డీయే గూటికి నితీశ్‌కుమార్!

## బీజేపీతో కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు నేడు పార్టీ ఎమ్మెల్యేలతో బీహార్ సీఎం సమావేశం అనంతరం రాజీనామా!

పాట్నా/న్యూఢిల్లీ, జనవరి 27: బీహార్ రాజకీయం రసకందాయంలో పడింది. రాష్ట్ర రాజకీయాల్లో హైడ్రామా నడుస్తున్నది. జేడీయూ అధినేత, సీఎం నితీశ్ కుమార్ మహాఘట్ బంధన్‌కు గుడ్‌బై చెప్పి మళ్లీ బీజేపీతో జట్టు కట్టేందుకు పావులు కదుపుతున్నారనే విస్తృత ప్రచారం నేపథ్యంలో ఏ క్షణం.. ఏం జరుగుతుందా? అనే ఉత్కంఠ నెలకొన్నది. సంకీర్ణ ప్రభుత్వంలోని ఆర్జేడీ, కాంగ్రెస్‌తో నెలకొన్న విభేదాల నేపథ్యంలో నితీశ్ ఆదివారం సీఎం పదవికి రాజీనామా చేసి, అనంతరం బీజేపీ మద్దతుతో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేసుకొన్నట్టు తెలుస్తున్నది.

ఆదివారం ఉదయం 10 గంటలకు జేడీయూ శాసనసభ పక్ష సమావేశం ఉంటుందని, ఆ తర్వాత నితీశ్ రాజీనామా చేస్తారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అనంతరం బీజేపీ నేతలతో సమావేశం తర్వాత నేరుగా రాజ్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్‌కు రాజీనామా పత్రం సమర్పిస్తారని తెలిపాయి. దీంతో పాటుగా బీజేపీ ఎమ్మెల్యేల మద్దతుతో కూడిన లేఖను అందజేస్తారని, ఆ వెంటనే సాయంత్రం 4 గంటలకు మరోసారి సీఎంగా నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని తెలిపాయి. కొంత మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా నితీశ్ వెంట వెళ్లేందుకు సిద్ధమైనట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం ఉన్న ఆర్జేడీ మంత్రులను తొలగించి, వారి స్థానంలో బీజేపీకి చెందిన వారికి క్యాబినెట్‌లోకి తీసుకోనున్నారనే వాదన కూడా ఉన్నది.

మాంఝీతో సంప్రదింపులు!


రాష్ట్రంలో సంక్షోభం నేపథ్యంలో ప్రభుత్వాన్ని నిలబెట్టుకొనేందుకు ఇండియా కూటమి ప్రయత్నాలు చేస్తున్నది. ఇందులో భాగంగా ప్రస్తుతం బీజేపీ కూటమిలో ఉన్న హిందుస్థాన్ అవామ్ మోర్చా చీఫ్ మాజీ సీఎం జితన్ మాంఝీతో కాంగ్రెస్ సంప్రదింపులు చేసినట్టు తెలుస్తున్నది. ఇండియా కూటమిలో చేరాలని మాంఝీకి ఫోన్ చేసి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కోరినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. నితీశ్‌తో మాట్లాడేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ ఆయన స్పందించలేదని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు.

చర్చోపచర్చల్లో పార్టీలు

జేడీయూ, ఆర్జేడీ, బీజేపీ నేతలు సమావేశాలు, చర్చల్లో మునిగిపోయారు. పాట్నాలో నితీశ్ కుమార్ నివాసంలో జేడీయూ నేతలు సమావేశమయ్యారు. మరోవైపు బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించింది. నితీశ్‌కు మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యేలు లేఖను రాష్ట్ర పార్టీ నేతలకు అందజేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. బీహార్ బీజేపీ నేతలు పలువురు అధిష్ఠానం పెద్దలతో కూడా భేటీ అయినట్టు తెలుస్తున్నది. అర్జేడీ నేత, డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ నివాసంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర సీనియర్ నేతలు సమావేశం అయ్యారు. ఏ నిర్ణయమైనా తీసుకొనే అధికారాన్ని ఆర్జేడీ అధినేత లాలూకు ఎమ్మెల్యేలు అప్పగించారని ఎంపీ మనోజ్ ఝా వెల్లడించారు.

నితీశ్‌కు షరతులతో బీజేపీ మద్దతు!

జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్‌కు బీజేపీ అంత ఉదారంగా మద్దతు పలుకడం లేదని తెలుస్తున్నది. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవులు ఇవ్వాలని షరతులు పెట్టినట్టు సమాచారం. సీఎంగా నితీశే ఉండి.. తమ పార్టీకి రెండు డిప్యూటీ సీఎంలు, అసెంబ్లీ స్పీకర్ పదవి ఇవ్వాలనే ప్రతిపాదలను బీజేపీ నేతలు అంతర్గతంగా జేడీయూ నేతల వద్ద పెట్టినట్టు తెలుస్తున్నది. అయితే పదేపదే కూటములను మార్చే నితీశ్‌కు మళ్లీ మద్దతు పలుకుడంపై రాష్ట్రంలోని బీజేపీ నేతలు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.



# మాజీ సిఎం కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ గ్రామ పంచాయతీలు.

-ప్రతి పల్లెను సుందరంగా తీర్చిదిద్దింది తెలంగాణ ప్రభుత్వం.
-గ్రామ పంచాయతీలు ప్రగతి పథంలో పయనించేలా కృషి చేసింది సర్పంచులు.
-ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీల కమిటీల నిర్మాణం చేసుకోవాలి.
-బీఆర్ఎస్ సైనికులకు ఏ కష్టం వచ్చినా తాము కంటికి రెప్పలా కాపాడుకుంటాను.
-మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు
-కోరుకంటి చందర్.







**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 27/అక్షరం న్యూస్:**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎంగా బాధ్యత తీసుకున్న కెసిఆర్ తమ పాలనలో ప్రతి పల్లే ను అభివృద్ధి కి చిరునామా మార్చి దేశానికే ఆదర్శంగా గ్రామపంచాయతి తెలంగాణ పల్లెలను మార్చారని రామగుండం మాజీ శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని పట్టణంలోని ఎమ్ ఆర్ కె బ్యాంకెట్ హాల్లో అంతర్గాం,పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ సర్పంచులను మాజీ ఎమ్మెల్యే అభినందన సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో పల్లె ప్రగతి కార్యక్రమం తీసుకుని వైకుంఠధామం డంప్ యార్డ్ పల్లె ప్రకృతి వనాలు చెత్త సెకరణకు ట్రాక్టర్లు ఏర్పాటు చేసి పల్లెను సుందరంగా తీర్చిదిద్దారని అన్నారు. గ్రామాలన్నీ అభివృద్ధితో పయనించాలని మాజీ సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేశారని చెప్పారు. గ్రామాభివృద్ధి లో సర్పంచులు ఎంతగానో సేవ చేశారని శ్రమించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన మహోద్యమ నేత కెసిఆర్ నాయకత్వంలో మనమందరం ప్రజాప్రతి నిధులుగా పనిచేయడం అదృష్టమని అన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులను వెచ్చించి చేసిన అభివృద్ధిని మనంచెప్పుకోకమూలంగానే పార్టీ కి మనకు నష్టం జరిగిందనిఅన్నారు సర్పంచులు రాబోవు కాలంలో కెసిఆర్ చేసినఅభివృద్ధి ని వివరించాలని సూచించారు. ఈనెల 31వ తేదీన సర్పంచులను పదవులు ముగుస్తుందని తిరగి ఎన్నికలు నిర్వహించేవరకు సర్పంచులను స్పెషల్ పర్సన్ ఇన్చార్జిగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికార పార్టీ మనప్రజాప్రతినిధులు గానీ మన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు గాని ఇబ్బందులు పెడితే వారికి అండగా బీఆర్ఎస్ పార్టీ తాము ఉంటామని చెప్పారు. రాబోవు కాలంలో సర్పంచులు ప్రజాప్రతినిధులు అందరూ కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఆముల నారాయణ నాయకులు కౌశిక హరి,వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి,సర్పంచ్ లు ధరని రాజేష్, బాదరవేన స్వామి,బండారి ప్రవీన్,తుంగపిండి సతీష్, మేరుగు పోశం,గుమ్ముల రవీందర్,పసూల నాగలక్ష్మి, భాస్కర్ కుర్ర వెంకటమ్మ నూకరాజు కొల్లూరి సత్య సతీష్ సందెల దివ్య మల్లయ్య కొలలత రావుల శారదా సాగర్ కొప్పు పుష్పలత రాజేశం కొంద్ర చంద్రం గంగాధరి దేవమ్మ రాములు ఎంపిటీసి కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పి టి స్వామి నడిపెల్లి మురళీధర్ రావు తోడేటి శంకర్ గౌడ్ తిరుపతి నాయక్ ఇంజపురి నవీన్ పర్లపల్లి రవి నూతి తిరుపతి నారాయణ దాసు మారుతీ జక్కుల తిరుపతి ఎదులాపురం వెంకటేష్ అచ్చే వేణు మేరుకు దేవరాజ్ అల్లం రాజన్న తోట వేణు కోల సంతోష్ గౌడ్ బోడ్డు రవీందర్ జేవి రాజు తోకల రమేష్ ముప్పిడి సత్యప్రసాద్,వాసు, సన్నీ,జక్కుల తిరుపతి,సట్టు శ్రీనివాస్,ఇరుగురాళ్ల శ్రావన్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్ల బాధ్యత ఎన్టిపిసి సింగరేణి యాజమాన్యం లదే.

## ఎమ్మెల్యే ఎమ్మేస్ రాజ్ ఠాకూర్.






**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 27/అక్షరం న్యూస్:**
సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణలో భాగంగా భక్తుల సౌకర్యార్థం చేయవలసిన ఏర్పాట్ల పూర్తి భాధ్యతలు సింగరేణి,ఎన్ టి పి సి సంస్థలు చేపట్టాలని రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. గోదావరి ఖని సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణకు సంబందించి వివిధ విభాగాల అధికారులు,ప్రజా ప్రతినిధులు,జాతర కమిటీసభ్యులు ,వి హెచ్ పి,భజరంగ్ దళ్ తదితర సంస్థల ప్రతినిధుల తో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలకు అవసరమైన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవలసిన సామాజిక భాధ్యత సింగరేణి,ఎన్టిపిసి సంస్థలపై ఉన్నందున ఇతర విభాగాలపై ఆర్థిక భారం పడకుండా జాతర ఏర్పాట్ల ఖర్చులను వారే భరించి పనులను చేపట్టవలసి ఉందని అన్నారు. గోయిల్ వాడ జాతర నిర్వహణలో ఎన్ టి పి సి,గోదావరిఖని జాతర నిర్వహణలో సింగరేణి సంస్థ ప్రదాన పాత్ర పోషించాలని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థతో పాటు ఇతర అన్ని ప్రభుత్వ విభాగాలు, ప్రైవేటు సంస్థలు తమ వంతు సహకారం అందిస్తాయని అన్నారు. తమ బొగ్గు ఉత్పతి పై దుష్ప్రభావం పడకుండా గోదావరి ఖని పుష్కర ఘాట్ వద్ద 1992 నుండి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణను సింగరేణి సంస్థ ప్రారంభించిందని అదే ఆనవాయితీని కొనసాగిస్తూ రెండేళ్లకోమారు ఇక్కడ జాతర నిర్వహించుకుంటున్నామని అన్నారు. జాతరకు విచ్చేసిన భక్తులకు గతంలో అనేక అసౌకర్యాలు కలిగాయని ఈ దఫా అలాంటివి పునరావృతం కాకుండా ఏర్పాట్లు చేయవలసి ఉంటుందని అన్నారు. జాతరకు సంబందించి తాత్కాలిక ఏర్పాట్లు కాకుండా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని అన్నారు. జాతరలో వాహనాల అస్త వ్యస్త పార్కింగ్ తో ఇబ్బందులు ఏర్పడకుండా మైదానంలోకి వి ఐ పి లతో సహా ఎవరి వాహనాల ప్రవేశం లేకుండా చూడాలని అన్నారు. జాతర నలుమూలలా అన్ని ప్రవేశ ద్వారాల వద్ద తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పోలీస్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. భక్తులకు మరుగు దొడ్లు,మహిళలకు స్నానపు గదులు,జాతర గ్రౌండ్ లో తగిన లైటింగ్,మంచినీళ్లు,పారిశుద్ధ్యం తదితర వసతులు కల్పించాలని ఆదేశించారు. పోలీస్ కంట్రోల్ రూమ్,వైద్య శిబిరం,మీడియా సెంటర్, అత్యవసర సేవలందించడానికి అన్ని విభాగాల సిబ్బంది తో వార్ రూమ్ ఏర్పాటు చేయాలని అన్నారు గోదావరి నది వద్ద లోతులోకి వెళ్ళకుండా బారికేడ్ , రెస్క్యూ టీమ్ అందుబాటులో ఉంచాలనిఆదేశించారు స్థానిక వ్యాపార సంస్థల సహకారంతో జాతరలో ఎల్ఇడి స్క్రీన్లు,ప్రదాన రహదారిలో అమ్మవార్ల లైటింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర సమయంలో వ్యాపార సంస్థల సహకారంతో సిరీస్ బల్బులు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే జాతర గ్రౌండ్ లో కూడా ఒక క్రమపద్ధతిలో అత్యంత సుందర%శీ% గా సిరీస్ బల్బుల అలంకరణ చేయాలని అన్నారు. భక్తులకు సేవలందించడానికి స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు. ముందుగా జాతర గ్రౌండ్ లో డస్ట్ పోయించి లెవలింగ్ చేయించే పనిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సింగరేణి సంస్థ అధికారులను ఆదేశించారు.



ఈ సంధర్భంగా వివిధ విభాగాలకు కేటాయించిన పనుల జాబితా పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు . జాతర ప్రారంభ%శీ% కంటే పది రోజుల ముందే అన్ని పనులఉ పూర్తి కావాలని ఆదేశించారు. జాతర అనంతరం గోదావరి నదికి కట్ట,సుందమైన పార్కు నిర్మించి ఆ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు గోదావరి ఖని సమ్మక్క సారలమ్మ జాతర గ్రౌండ్ సందర్శించనున్నట్లు తెలిపారు. ఈ సందర్శనలో అన్ని విభాగాల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు.
రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ సమావేశానికి అధ్యక్షత వహించగా మున్సిపల్ కమిషనర్ సి హెచ్ నాగేశ్వర్,ఎం ఆర్ ఓ కుమార స్వామి,సింగరేణి ఆర్ జి%--%1 జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్,కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి,ధాతు శ్రీనివాస్,జనగామ కవితా సరోజినీ,తేజస్వినీ,కన్నూరి సతీష్ కుమార్,కొలిపాక సుజాత,మహంకాళి స్వామి, దొంత శ్రీనివాస్,బొంతల రాజేష్,గాదం విజయ,బాల రాజ్ కుమార్,ధరణి స్వరూపా,ముస్తఫా నాయకులు వేగోలపు శ్రీనివాస్,సలీం,సంజీవ్,ఎన్ టి పి సి హెచ్ఆర్ అధికారి యుగంధర్ రావు,దేవాదాయ శాఖ ఇ డి సుజాత రెడ్డి,ఆర్ఎఫ్ సిఎల్ హెచ్ ఆర్ మేనేజర్ కొండా వంశీ కృష్ణ,ఫైర్ ఆఫీసర్ సత్యనారాయణ,సమ్మక్క సారలమ్మ ఇ ఓ కాంతా రెడ్డి,ఆర్ టి సి డిపో మేనేజర్ నాగభూషణం,ట్రాన్స్ కో ఎడిఇ అడిచర్ల శ్రీనివాస్, జాతర కమిటీ ఛైర్మన్ పిన్ని%శీ%టి శ్రీనివాస్ రెడ్డి,
వైస్ ఛైర్మన్ మోహన్ రెడ్డి,విహెచ్ పి ప్రతినిధులు వెంకన్న,అయోధ్య రవి,రాజు,సంపత్,హిందూ వాహిని ప్రతినిధులు రాజు,మణికంట తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ ఎల్లగౌడ్ ను అభినందించిన ఎమ్మెల్యే దొంతి

**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ జనవరి 27 అక్షరం న్యూస్/**
స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారంకాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టినటువంటి 6గ్యారెంటీ పథకాలలో భాగంగా ప్రతి గడప గడప కు తిరిగి వాళ్లకుకాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 పథకాల గురించి చెప్పి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసే విదంగా వాళ్లకు 6గ్యారెంటీ పథకాల గురించి వివరించి చెప్పి ప్రతి గడపకు చేరే విధంగా కృషిచేసినందుకు ఈరోజు తెలంగాణ రాష్ట్రయువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ ని నర్సంపేట క్యాంపు కార్యాలయంలో అభినందించి,తెలంగాణా స్టేట్ లో 14 ర్యాంక్ సర్టిఫికెట్ ని అందజేసిన మా అభిమాన నాయకులు పేద ప్రజల ఆశ జ్యోతి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గడప గడపకు 6 పథకాలు చేరేవిదంగా మొత్తం రాష్ట్రంలో చాలామంది మంది పాల్గొంటే అందులో నాకు తెలంగాణ రాష్ట్రములో 14 వ స్థానం మహబూబాబాద్ పార్లమెంట్లో వరంగల్ జిల్లాలో మొదటి స్థానం రావడంతో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటు ప్రతి కార్యకర్తను కంటి కి రెప్పలా కాపాడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలోటీపీసీసీ సభ్యులు పెడెం రామనంద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్ల పెల్లి రవిందర్ రావు నర్సంపేట కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లిడర్ వేముల సాంబయ్య గౌడ్ ,లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి.



**హనుమకొండ, పరకాల ,జనవరి 27, అక్షరం న్యూస్.**
పరకాల నియోజకవర్గం పరకాల మండలం పోచారం, పైడిపల్లి, నడికూడ మండలం కౌకొండ గ్రామంలో శనివారం రోజు నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి. పరకాల మండలం పోచారం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభించి గ్రామ సర్పంచ్ పెండ్లి పద్మ బాపిరెడ్డిని శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పరిపాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీ భవనాలను నిర్మించినట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేసే గుణం ఉండాలని ప్రజా సంక్షేమ పాలనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎంపీపీ తక్కలపల్లి స్వర్ణలత జీవన్, గ్రామ ఎంపీటీసీ కోరే రమేష్, పరకాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన నాగుర్ల.







**హనుమకొండ, పరకాల ,జనవరి 27, అక్షరం న్యూస్.**
తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ తెలంగాణ రైతు విమోచన చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగూర్ల వెంకటేశ్వర్లు శనివారం రోజు హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండలం నర్సక్కపల్లె గ్రామానికి చెందిన కేశిరెడ్డి సంజీవ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వారి భౌతికానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదే గ్రామానికి చెందిన కోడెం సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎడ్లపల్లి రాజయ్య కుమారుడు యడ్లపల్లి నరేష్ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురికాగా బాధితుడిని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయనతోపాటు గ్రామ సర్పంచ్ తిప్పర్తి సాంబశివరెడ్డి, ఉపసర్పంచ్ ధర్మారావు, హనుమకొండ జిల్లా ఆర్ఎంపీ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్ రావు, బీసీ రైతు సంఘం అధ్యక్షులు వరికల కిషన్ రావు, నాగుర్ల బాపురావు, దేవేందర్, మోర్తల దేవేందర్ ,సూరవు కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ న్యూస్" క్యాలెండర్ ను అవిష్కరించిన ఎస్ఐ మాధవ్ గౌడ్



**వరంగల్ జిల్లా/ ఖానాపూర్ మండలం/జనవరి 27 అక్షరం న్యూస్/**
ఖానాపురం పోలీస్ స్టేషన్ లో "పబ్లిక్ న్యూస్" క్యాలెండర్ ను ఖానాపురం ఎస్ ఐ బొంగు మాధవ్ గౌడ్ శనివారం అవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ వాస్తవాలను రాస్తూ ,అవినీతి ,అక్రమాలను అసాంఘిక ఘటనలను పత్రికలు వెలికితీయాలన్నారు. సమాజాభివృద్ధికి పత్రికలు ప్రజల పక్షం పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో "పబ్లిక్ న్యూస్" చీఫ్ ఎడిటర్ వెంకట్ నాయక్ , టీడబ్లూజేఏ హన్మకొండ జిల్లా అద్యక్షులు గుగులోత్ హుస్సేన్ నాయక్ ,రిపోర్టర్లు బి.మల్లేష్ అమృనాయక్ ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంజీవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బుర్ర దేవేందర్ గౌడ్.



**హనుమకొండ, పరకాల ,జనవరి 27, అక్షరం న్యూస్.**
హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన కేశిరెడ్డి సంజీవరెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా శనివారం రోజు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ సంజీవ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయనతోపాటు పాడి ప్రతాప్ రెడ్డి, జింకజువ్వ కుమారస్వామి, ముంజ విజేందర్, బుర్ర సురేందర్, పాడి వివేక్ రెడ్డి, కోడెపాక ప్రమోద్, గుర్రాల సాంబరెడ్డి, రమణ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకునే నేస్తం పూర్ణ చారి.

**హనుమకొండ, పరకాల ,జనవరి 27, అక్షరం న్యూస్.**
రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామంలో పద్మశాలి కులానికి చెందిన నిరుపేద కుటుంబం వలస కృష్ణ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందగా ఆ విషయం తెలుసుకున్న పరకాల తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి వెంటనే స్పందించి శనివారం రోజు వారి గ్రామానికి వెళ్లి మృతుని భార్య అనితకు 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు. ఎక్కడ కష్టమొచ్చినా తాను ఉన్నానని పరకాల పట్టణానికే కాకుండా పక్క జిల్లాలకు సైతం సేవ చేసేందుకు వెళుతున్న కౌన్సిలర్ పూర్ణ చారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పుట్ట రవీందర్ , దాసరి రవి, కోర్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# వాహనాలను అజాగ్రత్తగా డ్రైవింగ్‌తోనే అధిక రోడ్డు ప్రమాదాలు

- రోడ్ సేఫ్టీ,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి
- మంచిర్యాల డిసిపి సుధీర్ రామ్నాథ్ కేకన్



**మంచిర్యాలబ్యూరో,జనవరి27,(అక్షరం న్యూస్):**

రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ లో ఆటో డ్రైవర్లకు శనివారం పెద్దఎత్తున అవగాహన సదస్సు నిర్వహించారు.ఆ సదస్సుకు మంచిర్యాల డీసీపీ సుధీర్ రామ్నాథ్ కేకన్(ఐపిఎస్)ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు,మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి అతిథులుగా పాల్గొన్నారు.ఆ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ..ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు.ఆ ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని,వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని గుర్తు చేశారు.కాగా ట్రాఫిక్ నిబంధనల పట్ల,సైనేజ్ ల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు.ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు వివరించారు.ఆ ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెదగాలని,ప్రమాదాల నివారణకు సహకరిస్తూ ప్రమాదరహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరారు.ఆ నేపథ్యంలోనే ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని,రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని ప్రకటించారు.దాంతో ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకునే సమయంలో,దింపే సమయంలలో రోడ్డు పక్కన ఆపాలని,తద్వారా ప్రయాణికుల భద్రత లక్ష్యంగా మన్ననలు పొందాలని తెలిపారు.ఆ తరణంలో ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్ లలో మాత్రమే నిలపాలని,వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ పై శ్రద్ధ వహించాలన్నారు.అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని వెల్లడించారు.ఆ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సామజిక బాధ్యతగా క్షతగాత్రులను దగ్గరలో ఉన్న ఆస్పత్రికి తరలిస్తే వారిని బతికించుకోవచ్చున్నారు.అదేవిదంగా త్వరలో లైసెన్స్ మేళా-ఆటో డ్రైవర్స్ కోసం వైద్య శిబిరం కూడా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఆ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి,ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు,సీఐ నరేష్ కుమార్,సిబ్బంది,ఆటో డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు.





**ఆర్కేపీలో హెల్మెట్ ధరించిన వాళ్లకు పువ్వుబహుమానం -ఎస్సై బి.రాజశేఖర్**

రామగుండం పోలీసు కమిషనర్ రెమా రాజేశ్వరి(డిఐజి)ఆదేశాలు మేరకు జనవరి-15వ తేదీ నుంచి వచ్చే నెల ఫిబ్రవరి-15వ తేదీ వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శనివారం రామకృష్ణాపూర్ ఎస్సై బి.రాజశేఖర్ తెలిపారు.ఆ మేరకు పట్టణంలోని క్యాతనపల్లి రైల్వే గేట్ ప్రాంతంలో చేపట్టిన కార్యక్రమంలో స్థానిక ఎస్సై రోడ్డు భద్రత గురించి వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కలిపించారు.అయితే ఎక్కువశాతం మరణాలు హెల్మెట్ వాడకపోవటం వల్ల జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు మోటార్ సైకిల్ తో పాటు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.ఆ సందర్భంగా హెల్మెట్ ధరించినవాళ్లకు పువ్వులు అందించి ప్రోత్సాహించారు.ఆ కార్యక్రమంలో ఎస్సైతో పాటు పట్టణ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేడు అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ



**పెద్దపల్లి రూరల్ జనవరి 27 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం కుర్మపల్లిలో ఆదివారం అంబేడ్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రజలు తరలిరావాలని అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు పిలునిచ్చారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేషంలో వారు మాట్లాడుతూ, ఐటి, శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగునని తెలిపారు. మద్యాహ్నం 2గంటలకు కార్యక్రమం మొదలవుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, పార్లమెంటు సభ్యుడు వెంకటేష్ నేత, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్, కవ్వంపల్లి సత్యనారాయణ, అడ్లూరి లక్ష్మన్ హాజరవుతారని తెలిపారు. ఈ సమావేషంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపెల్లి సతీష్, జిల్లా కో కన్వీనర్ ఇండిబిల్లి రవీందర్ కుమార్, మాటూరి దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మార్పీఎస్ సమీక్షా సమావేశం.



**పెద్దపల్లి టౌన్ జనవరి 27 అక్షరం న్యూస్**

హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 29న ఎమ్మార్పీఎస్ సమీక్షా సమావేశం జరగనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోంండ్ర శంకర్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున మాదిగలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన మాదిగ ఎమ్మెల్యేలను ఘనంగా సన్మా నించనున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను కేంద్రం నియమించిన కమిటీ కాలయాపన చేయకుండా పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలుపాలని కోరారు. సమావేశంలో జిల్లా కన్వీనర్ రేకుల స్వామి, మాతంగి శంకర్, వడ్లూరి తిరుపతి, గాజుల సురేందర్, పులిపాక సంపత్, పల్లె ప్రేమ్ కుమార్, పల్లె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం రామవరం మాత శిశు కేంద్రంలో ఆగని మరణాలు

- ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా జిల్లాలో మాతా శిశు మరణాలు ఆగడం లేదు
- సకాలంలో వైద్యం అందకపోవడం వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణులు, బాలింతలు మృత్యువాత పడుతున్నారు.
- పుట్టిన వెంటనే నాణ్యమైన సంరక్షణ లేకపోవడం చికిత్స లేక పోవడంతో చనిపోతున్న దారుణ పరిస్థితి నెలకొంది.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/జనవరి 27సుజాతనగర్ మండలం అక్షరం న్యూస్ :**

సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం గ్రామంలో 24వ తారీఖు రాత్రి కొత్తగూడెం ప్రభుత్వ మాత శిశు కేంద్రంలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా తల్లి బిడ్డలైన చింతాల సింధు (23సం) మృతి చెందిన హృదయ విదారక సంఘటన జరిగింది కుటుంబ సభ్యులను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పరామర్శించి ఓదార్చారు సింధు మృతికి కారకులైన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆసుపత్రి సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ కు ఫోన్ ద్వారా తెలిపారు కొత్తగూడెం ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రిలో జరిగిన సంఘటనను పై స్థాయి అధికారులకు తెలియజేశానని, ఆసుపత్రి సూపరిండెంట్ తనతో స్వయంగా అబద్ధాలు చెప్పాడని కొత్తగూడెం జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ తీరుపై ఆగ్రహంవ్యక్తపరిచారుసింధు అప్పుడే పుట్టిన నవజాత శిశువు మృతికి కారకులైన డాక్టర్లు సిబ్బందిపై కొత్తగూడెం జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ కు ఫిర్యాదు చేసారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి మృతురాలి



కుటుంబ సభ్యులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై ముఖ్యమంత్రికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి లేఖ రాయనున్నట్లు తెలిపారు

## గ్యాస్ సిలిండర్ సరఫరా సమయంలో అదనపు చార్జీలు వసూలు చేయవద్దు

**అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి- 27 అక్షరం న్యూస్**

కస్టమర్లకు ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసే సమయంలో ఎటువంటి అదనపు డెలివరీ చార్జీలు వసూలు చేయకుండా డీలర్లు జాగ్రత్త వహించాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లాలోని ఎల్.పి.జి డీలర్లతో సమావేశం నిర్వహించారు అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి ఎల్.పి.జి డీలర్లు గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసినప్పుడు వినియోగదారుల దగ్గర్నుంచి డెలివరీ బాయ్స్ అదనపు చార్జీలు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని,డెలివరీ బాయ్స్ అదనపు డెలివరీ చార్జీలు వసూలు చేసిన సంఘటన ఏమైనా ఉంటే వెంటనే సదరు డెలివరీ బాయ్స్ ను ఉద్యోగం నుంచి తొలగించాలని ఆదేశించారు. ఎల్.పి.జి డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ కస్టమర్లతో ఎప్పటికప్పుడు ఫోన్ లో వివరాలు సేకరిస్తూ వినియోగదారు లకు గ్యాస్ సక్రమంగా సరఫరా అవుతుందో లేదో తెలుసుకోవాలని, ఎవరైనాఅక్రమాలకు పాల్పడితే ఏజెన్సీలతో పాటు వారి సిబ్బంది మీద కూడా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అదనపు కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నో బ్యాగ్ డే



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 27 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సెంటినరీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం లో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు తో విద్యార్థులు సమావేశమయ్యారు. గ్రామ మౌలిక సదుపాయాల గురించి తెలుసుకున్నారు. గ్రామంలోని రామగిరి ఖిల్లా ప్రాంతాన్ని పరిశీలించారు. ఇక్కడ ఉన్న కృషి విజ్ఞాన కేంద్రంలో నాటిన మొక్కలను,చెట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈశ్వరమ్మ, బరపటిపల్లి హెచ్ఎం హరిత, ఉపాధ్యాయురాలు టి. రజిత, లతా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి బీరువా అందజేత



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 27 అక్షరం న్యూస్:**

ఘనతంత్ర దినోత్సవాన్నీ పురస్కరించుకొని రామగిరి మండలంలోని బేగంపేట అంగన్వాడీ కేంద్రానికి గాదగోని నరేష్ స్నేహ దంపతుల కుమారుడు కియాన్ ఆర్యన్ బీరువా అందజేశారు.కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కుటుంబ సభ్యులు వేముల కరుణ రాజన్న, అంగన్వాడీ టీచర్ కొంండ్ర సుమిత, రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శివ,ఉపసర్పంచ్ మంతెన చంటి, టౌన్ అధ్యక్షులు కల్వల శంకర్,ఎంపిటిసి మారగోని కరుణ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ లో డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తాం : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**20 లక్షల నిధులతో కలవర్ట్,ఓపెన్ డ్రైన్ పనులు ప్రారంభం.**

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 27/అక్షరం న్యూస్:**

రామగుండం కార్పొరేషన్ పరిధిలో ప్రతి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ అన్నారు.ఈ సందర్భంగా గోదావరిఖని 7 వ డివిజన్ గంగ నగర్ లో 20 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కల్వర్టులు, పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో కార్పొరేషన్ పరిధిలో చాలా డివిజన్ లు అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్నాయన్నారు.ప్రణాళికతో కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు చేపడుతూ నియోజకవర్గాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దుతామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తామన్నారు.ప్రజల సహకారంతో నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా పాలన తీసుకు వస్తామని తెలిపారు.ఎవరికి ఎటువంటి ఇబ్బందులు వచ్చిన నేరుగా ప్రజలు నా దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి పాటుపడతామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్ కుమార్,మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేషన్ ఏఈ, డిఈ తో పాటు అధికారులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్పొరేటరులు,వివిధ విభాగాల అధ్యక్షులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వైద్యశాల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**మెడికల్ కళాశాల స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**

**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ జనవరి 27 అక్షరం న్యూస్/**

పట్టణ శివారులోని 250 పడకల ఆసుపత్రి నిర్మాణం గతంలో పిల్లర్ సరిగా లేని విషయమై ఎస్సి పై ఆగ్రహం. వ్యక్తం చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి,పట్టణంలోని 250 పడక ఆసుపత్రి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన నర్సంపేట ఎమ్మెల్యే రెవెన్యూ ఇంజనీరింగ్ వైద్య అధికారులతో కలిసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నిర్మాణంలో ఉన్న ఆసుపత్రిని సందర్శించడంతోపాటు వైద్య కళాశాల నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఈ అకాడమీ ఇక్కడ విద్యార్థులకు సౌకర్యాలు కల్పించే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మూడు నెలలు వైద్యశాల అందుబాటులోకి వచ్చే విధంగా పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వైద్య విద్య కళాశాలకు స్థలం కేటాయించడంతోపాటు రైతులకు దారి,ఆసుపత్రి దారిలను వేరువేరుగా ఏర్పాటు చేయాలని రెవిన్యూ అధికారులకు సూచించారు అనంతరం ఆస్పత్రి కల్యాతిరిగి నాణ్యత ప్రమాణాలు వాటికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ .గోపాల్,డాక్టర్.మనోజ్ లాల్, ఇంజనీరింగ్ అధికారులు,ఎమ్మార్వో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, మండల నాయకులు,పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## అక్రమ మైనింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి27 అక్షరం న్యూస్**

మట్టిమాఫియా చేస్తున్న బెదిరింపుల నుండి తనను రక్షించాలని పెద్దపల్లికి చెందిన మట్టి వ్యాపారి సానికొమ్మ రాంరెడ్డి అధికారులను కోరారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేషంలో రాంరెడ్డి మాట్లాడుతూ, పెద్దపల్లి మండలం మద్దికుంట గ్రామ శివారులోని సర్వే నం.390లో మూడెకరాల 34గుంటల్లో ప్రభుత్వ అనుమతులను పొంది మట్టి క్వారి నడిపిస్తున్నట్లు తెలిపిన ఆయన, ఎలాంటి అనుమతులు లేకున్నా కొంతమంది వ్యక్తులు మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని వివరించారు. ప్రభుత్వానికి వే బిల్లులు చెల్లిస్తూ, లాయల్టి కడుతూ వ్యాపారం చేస్తుకుంటున్న తనను బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై సంబందిత అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని వాపోయాడు. జిల్లా అధికారులు ఇప్పటికైనా కల్పించుకొని తనకు న్యాయం చేయాలని కోరాడు.



### రాష్ట్ర స్థాయి కరాటే విజేతలను అభినందించిన ఉపాధ్యాయులు



**ఓదెల/పెద్దపల్లి జనవరి 27(అక్షరం న్యూస్ ):** ఓదెల మండలంలోని హరిపురం మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను శనివారం అభినందించారు.హరిపురం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వరంగల్ జిల్లా పరకాలలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో పథకాల పంట పండించారు.ఇందులో అక్షయ్ కుమార్ స్వర్ణ పథకం సాధించగా,వర్షిత్ కుమార్,శాన్వి,ప్రవళిక,రియాన్సీ రజిత పథకాలు సాధించగా మిగిలిన 14 మంది కాంస్య పథకాలు సాధించారు. వీరికి పుర ప్రముఖుల చేతుల మీదుగా పథకాలు,సర్టిఫికెట్లు అందజేశారు.అధేవిధంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ సేవా సమితి కి దాతలు విరాళాలు అందజేశారు.ఇందులో తుమ్మల ఓదెలు గారి స్మారకార్థం వారి కుమారుడు మాజి ఎస్ఎంసి వైస్ చైర్మన్ కుమార్ 10,000 రూపాయలు,ఆసరి శ్రీకాంత్ స్మారకార్థం వారి తల్లిదండ్రులైన మల్లేశ్వరి రాజ కొమురయ్యలు 5000 రూపాయల విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ గుండేటి మధు,ఉపసర్పంచ్ నాగరాజు,మాజీ ఎస్ఎంసి చైర్మన్ బిక్షపతి,వైస్ చైర్మన్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,గ్రామస్తులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే విజ్జన



**ఓదెల/పెద్దపల్లి జనవరి 27(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన కొండపలకల రాములు ఇటీవల మరణించగా శనివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబానికి అండదండగా ఉంటూ అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి గుండేటి ఐలయ్య యాదవ్ ఎంపిటిసి గోపు లావణ్య నారాయణరెడ్డి అమ్ముల బిక్షపతి జైపాల్ రెడ్డి మారబోయిన రామస్వామి శివశంకర్ సదయ్య కృష్ణస్వామి తోపాటు తదితరులు పాల్గొన్నారు

### విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి

**- ఎస్సై రఘుపతి**




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), జనవరి 27:** విద్యార్థులు సైన్స్ పట్ల మరింత ఆసక్తిని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఎస్ఐ సిహెచ్.రఘుపతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెక ముకి సైన్స్ సంబరాలతో పాటు సైన్స్ టాలెంట్ పరీక్షలను శనివారం నిర్వహించగా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ జ్యోతి శ్రీహరి అధ్యక్షత వహించగా ఎస్ఐ సిహెచ్. రఘుపతి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర ల్చకోని, సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవడంతో పాటు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపర్చి, వారిని అప్రమత్తం చేయాలని అన్నారు. జిల్లా స్థాయి పోటీలకు మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ తో పాటు అశ్వరావుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలోని సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలలు ఎంపికయినట్లు జన విజ్ఞాన వేదిక కన్వీనర్ శ్రీహరి తెలి పారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రఘునందన్ రెడ్డి, రఘునాథపల్లి, నిడిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపేంద్రం. ఆనంద్ కుమార్, జెవివి జిల్లా బాధ్యుడు శోభన్ రెడ్డి, ఉపాధ్యాయులు బాల్నే నాగభూషణం, యాకయ్య, జంపయ్య, పుల్లా రెడ్డి, సత్యనారయణ, మధుసూదన్ రెడ్డి, వేణుగోపాల రావు, ప్రసూనా రాణి, నర్సింగ రావు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎన్‌టిపిసి దీప్తి మహిళా సమితి సభ్యుల ఉల్లాసము మధ్య పిక్నిక్ కమ్ స్పోర్ట్స్ డే

**జ్యోతి నగర్ జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎన్టిపిసి రామగుండం దీప్తి మహిళా సమితి సభ్యులు శనివారం కరీంనగర్‌లోని జింకల పార్క్‌లో పిక్నిక్ కమ్ స్పోర్ట్స్ దినోత్సవం ఉల్లాసంగా జరుపుకున్నారు. . దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు చిన్మోయి దాస్ నేతృత్వంలో 65 మంది మహిళా సభ్యులు ఈ కార్యక్రమంలో ఆటపాటలతో సరదాగా గడిపారు. పిక్నిక్ ఉదయం 10 గంటలకు పాసింగ్ ది పిల్లో గేమ్‌తో ప్రారంభమైంది. తర్వాత రోల్ ది స్టోన్, సెల్ఫీ గేమ్, సైడ్ రన్ వంటి అనేక ఇతర ఆటలు ఆడుకున్నారు. 65 మందికి పైగా సభ్యులు తమ పిల్లలతో సహా పిక్నిక్‌లో హాజరు కాగా ఆట పాటల మధ్య లంచ్ మరియు రీల్స్ పోటీతో ముగిసింది. ఈ పిక్నిక్ కార్యక్రమంలో అధ్యక్షురాలు చిన్మోయి దాస్, ప్రె , వైస్ ప్రెసిడెంట్ ఉర్జస్వల దేశాయ్, వెల్ఫేర్ ఇంచార్జ్ పద్మశ్రీ వేముల, మంజుల రెడ్డి, ఇంచార్జ్ బాల్ భవన్, అర్చన పటేల్, ఇంచార్జ్ కిడ్స్ కార్నర్, శ్రీమతి. బి సుహాసిని, జనరల్ సెక్రటరీ, అన్ని కమిటీ సభ్యులు , హెచ్ ఆర్ వి భాగం నుండి కోఆర్డినేటర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఘనంగా హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 27/అక్షరం న్యూస్:** గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి తాజుద్దీన్ బాబా జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు చౌరస్తా నుండి చందల్,బాబా పల్లకి సేవను రీగల్ షా మార్ట్,లక్ష్మీ నగర్,కళ్యాణ్ నగర్,తిరుమల నగర్ వీధుల మీదుగా కాకతీయ నగర్ తాజుద్దీన్ బాబా మందిరం వరకు ర్యాలీ మహిళల కోలాటాలు డ్యాన్సులతో బాబా చందల్ ఊరేగింపు దర్బార్ వరకు తీసుకువెళ్లి సాయంత్రం బాబా దర్బార్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బాబా జన్మదిన కేకును కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా చేశారు. నేడు ఆదివారం 28వ తేదీ దర్బార్ లో పుణ్యవచన కార్యక్రమం కూల్ అనంతరం రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పాఠశాలకు రాని విద్యార్థుల ఇంటికి ప్రధానోపాధ్యాయుడు






**ఓదెల/ పెద్దపల్లి జనవరి 27(అక్షరం న్యూస్ ):** ఓదెల మండలంలోని కొలనూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వినూత్న రీతిలో విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంటింటికి వెళ్లి తనదైన శైలిలో అవగాహన కార్యక్రమం నిర్వహించాడు ఈ సందర్భంగా పాఠశాలకు హాజరు కాని పదవ తరగతి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ప్రధానోపాధ్యాయుడు కొలనూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హజరు కాని విద్యార్థులకు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతూ పాఠశాలకు హాజరుకాని విద్యార్థుల ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు, విద్యార్థులకు పోటీ ప్రపంచంలో విద్యతో వచ్చే జ్ఞానం తో,కలిగే ప్రయోజనాలను వివరించామన్నారు.అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించారు.

# వీరన్న సేవలో దేవాదాయ శాఖ అదనపు కమిషనర్





**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 27 (అక్షరం న్యూస్):** రాష్ట్ర దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కూరాకుల జ్యోతి కొత్తకొండ భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వీరభద్రుడికి కోడె మొక్కులు, కోర మీసాలు సమర్పించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై ఈవో కిషన్ రావు తో చర్చించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. ఈవో కిషన్ రావు స్వామివారి జ్ఞాపిక తో పాటు,ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, వీరభద్రయ్య, ఆలయ సిబ్బంది రామకృష్ణారావు, సంజీవరావు, శ్రీధర్, బిక్షపతి, రాజు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకోండి

**- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ**





**ఓదెల/ పెద్దపల్లి జనవరి 27(అక్షరం న్యూస్):** ఓదెల మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రేణుకా దేవి అధ్యక్షత తో నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు వివిధ శాఖల సంబంధించిన అధికారులు హాజరయ్యారు ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు తమ నివేదికను సమావేశంలో చదివి వినిపించారు ఈ సందర్భంగా మిషన్ భగీరథ డి ఈ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నిరంతరాయంగా మిషన్ భగీరథ నీళ్లు ఇస్తున్నామని ఈ సందర్భంగా కనగర్తి సర్పంచి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తమ గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని అదేవిధంగా గ్రామ ప్రజల సౌకర్యార్థం నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పరచుకోవడం జరిగిందని దానికి ఇప్పటివరకు నిధులు ఇవ్వడం లేదని. ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా కొలనూరు గోపరపల్లి గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని అధికారులను నిలదీశారు ఈ సందర్భంగా డి ఈ స్రవంతి మాట్లాడుతూ ఎక్కడైతే సమస్య ఉందో ఆ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు ఈ నేపథ్యంలో సమ్మక్క సారలమ్మ జాతర ఉన్నందున ఎస్సారెస్పీ నీటి ద్వారా ప్రతి చెరువును నింపాలని అదేవిధంగా ఏప్రిల్ 15 వరకు రైతులకు పంటలు రక్షించుకోవడం కోసం నీరు విడుదల చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు అదేవిధంగా గ్రామీణ పేదరిక నిర్మూలన అధికారి లతా మంగేశ్వరి మాట్లాడుతూ మండలంలో 30 కోట్ల 46 లక్షల లోన్లు మహిళా గ్రూపులకు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా 77280.80 కిలోల వడ్లు కొనుగోలు చేశామని వచ్చిన చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు ఈ సందర్భంగా పిట్టల ఎల్లయ్య పల్లె సర్పంచ్ పిట్టల సరిత మాట్లాడుతూ తమ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కొలనూరు నుండి వయా పిట్టలల్లే పల్లె. కన గర్తి మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు .

అదేవిధంగా తాసిల్దార్ బి యాకన్న మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు కోసం మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు ఇదే పద్యంలో పొత్కపల్లి సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డులో పేర్లు ఉండి కూడా బియ్యం రావడంలేదని. ఈ విషయం తమరి ద్వారా పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అన్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అలాంటి విషయాలను పరిష్కారం చేస్తానని అన్నారు .

ఈ సందర్భంగా ఎంపీపీ రేణుకా దేవి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలం నుండి సర్పంచులు ఎంతో కష్టపడి గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేశారని తప్పకుండా ఇంకా ఏమైనా పెండింగ్ బిల్లులు ఉంటే త్వరగా చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ సందర్భంగా జెడ్పిటిసి గంట రాములు మాట్లాడుతూ గ్రామాలకు పట్టుకున్న ప్రథమ పౌరులు అని ఇంకొక మూడు రోజుల్లో ప్రథమపరుల పదవీకాలం ముగిస్తుందని అదేవిధంగా ఎవరికైనా పెండింగ్ బిల్లులు ఉన్నట్టయితే తప్పకుండా వారి పెండింగ్ బిల్లులు వచ్చే విధంగా కృషి చేస్తానని మేము ఇంకొక మూడు నెలలు పదవిలో ఉంటామని ఆ కాలంలో తప్పకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామని అదేవిధంగా గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్క సర్పంచ్ ఎంతో కష్టపడ్డాడని తప్పకుండా అదొక మైలురాయి అవుతుందని ప్రయోజనాలు గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కందకు కట్టినట్టు కనబడుతుందని అది తప్పకుండా ప్రతి ఒక్క సర్పంచ్ కి ఒక పెద్ద గుర్తింపు ఉంటుందని అన్నారు

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనారపు రేణుక దేవి జెడ్పిటిసి గంట రాములు ఎం పి డి ఓ జి సత్తయ్య తాసిల్దార్ బి. యాకన్న సూపరింటెంట్ శ్రీధర్ తొ పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ ఆలయ నిర్మాణానికి విరాళం


జై శ్రీరాం జై హనుమాన్
శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానము
ఆలయ పునర్నిర్మాణము కొరకు
గ్రా॥ సైదాపూర్, మం॥ వె-సైదాపూర్, జి॥ కరీంనగర్.
నెం. 75 రశీదు తేది 27/01/2024
శ్రీ Alladi Vijaya
తండ్రి w/o Alladi Raju గోత్రం Vibhirishetla
గ్రామము Hyderabad గారి నుండి
రూ॥లు అక్షరాల Fifty Thousand Sixteen Rupees
శ్రీ భక్తాంజనేయస్వామి దేవస్థానము పునర్నిర్మాణం కొరకు స్వీకరించనైనది.
Rs. 50016/-
తీసుకున్నవారి సంతకం.

**కరీంనగర్/సైదాపూర్,జనవరి27(అక్షరం న్యూస్):** మండలంలోని సైదాపూర్ భక్తంజనేయ ఆలయ నిర్మాణానికి అల్లాడి విజయ రాజు దంపతులు చందా నందయ్య భూలక్ష్మి పేరు తో హనుమాన్ కమిటీ సర్పంచ్ చందా శ్రీనివాస్ కి రూపాయలు యాభై వేల పదహార్లు విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ సర్పంచ్ చందా శ్రీనివాస్ తెలిపారు.వారికి కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

## విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన మాజీ ఎంపీపీ ఉద్యోగికి సత్కారం



**జ్యోతి నగర్ జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ఎన్ టి పి సి లో ఉద్యోగం చేసి రిటైర్ అయిన సురేందర్ గౌడ్ కెనడా వెళ్లి 8 నెలల తర్వాత తిరిగి వచ్చిన సందర్భంగా ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని అతని నివాసంలో ఎన్టిపిసి మాజీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి మాజీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ముత్యాలు దుర్గం నరసయ్య రామనారాయణ లాలయ్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. గత ఏప్రిల్ లో సురేందర్ గౌడ్ దంపతులు కెనడాలోని తమ పిల్లల వద్దకు వెళ్లి ఇటీవలే తిరిగి వచ్చారు.

## గ్రంధాలయనికి రావాల్సిన సెస్ బకాయిల వివరాలపై నివేదిక అందజేయండి

- గ్రంధాలయ అభివృద్ధిపై సర్వసభ్య సమావేశంలో అదనపు కలెక్టర్ : మధుసూదన్ రాజు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.27/ అక్షరం న్యూస్:** జిల్లా గ్రంధాలయ సంస్థ భద్రాద్రి కొత్తగూడెం నందు శనివారం ఇంచార్జీ స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 2024-25 బడ్జెట్ తో పాటు గ్రంధాలయ అభివృద్ధికి సంబందించిన పలు అంశాలను తీర్మానించడం జరిగింది. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల నుండి రావాల్సిన సెస్ బకాయిల వివరాలపై నివేదిక అందచేయాలని ఆదేశించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న గ్రంధాలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్, డిపిఓ రమాకాంత్, జిల్లా విద్యాశాకాదికారి వెంకటేశ్వర చారి, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఏ మంజువాణి, ఆఫీస్ ఇన్చార్జి యం.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ

- కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య



**జఫర్ గడ్, జనవరి27, అక్షరంన్యూస్ :** జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని తీగారం గ్రామంలోని మండల ప్రాథమిక పరిషత్ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు సుమారు 100 మందికి కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య నోట్ బుక్స్ పెన్నులను అందించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..చిన్నతనం నుంచే విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా సమాజం నుంచి ఏం లబ్ధి పొందాము దానిలో నుంచి ఎంతో కొంత తిరిగి మళ్లీ సమాజానికి ఇవ్వాలని అలా ఇవ్వడం లోనే ఆనందం ఉంటుందని అందుకు అనుగుణంగానే కడియం ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు వారి పై చదువుల కోసం చేయూతను అందిస్తూ మరికొంతమంది మానసిక వికలాంగులకు, అనాధ పిల్లలకు కూడా కడియం ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అలా ఇవ్వడం లోనే వారికి సంతోషం కలుగుతుందని అన్నారు. తీగారం పాఠశాలలోని చిన్న పిల్లల్ని చూస్తుంటే సీతాకోకచిలుకల లాగా ఉన్నారని ఇక్కడ ఉన్న ఈ పాఠశాల మన ఊరు మనబడి కార్యక్రమంలో పైలట్ ప్రాజెక్టుగా అన్ని పనులను పూర్తి చేసుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోనె జయపాల్ రెడ్డి, ఎం.పీ.టీ.సీ గోనె సంధ్యారాణి రాజేష్,విద్యా కమిటీ చైర్మన్ ఎల్మకంటి నాగరాజు, పాఠశాల హెడ్ మాస్టర్ జి. శ్రీనివాస్, పి. మహేందర్, గ్రామంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి రెండు నుంచి పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్..

- టోర్నమెంట్ బ్రోచర్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 27 /అక్షరం న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి కేంద్రీయ విద్యాలయం రోడ్ లో పీఎస్ఆర్ యూత్ ఏనుగు మహేష్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 నుంచి 9వ తేది వరకు పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది. ఇందుకు సంబంధించిన బ్రోచర్ టీ షర్ట్స్ ను హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవిష్కరించారు. టోర్నమెంట్ నిర్వహణకు శ్రీకారం చుట్టిన మహేష్ ని పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు.

# సమ్మక్క సారక్క జాతరకు అన్ని ఏర్పాటు చేయాలి





- సింగరేణి ఎన్టీపీసీ అధికారులతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమావేశం

**జ్యోతి నగర్ జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సమ్మక్క సారక్క జాతర సందర్భంగా రామగుండం నియోజకవర్గం మున్సిపల్ ఆఫీసులో మున్సిపల్ అధికారులతో శనివారం సింగరేణి, ఎన్టిపిసి అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సమ్మక్క సారక్క జాతరకు విచ్చేస్తున్న భక్తులకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేయాలని ఏ లాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సింగరేణి ఎన్టీపీసీ సంస్థలు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. శాంతి భద్రతలు సభ్యంగా ఉండేలా చూసే బాధ్యత పోలీస్ సిబ్బంది తీసుకోవాలని జాతరకు సంబంధించిన ఏర్పాట్ల విషయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలకు భక్తులకు సంతోషంగా తిరిగి ఇంటికి వెళ్లే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మరియు మేయర్ వంగి అనిల్ కుమార్ మున్సిపల్ అధికారులు, సింగరేణి మరియు ఎన్టిపిసి అధికారులు వివిధ పార్టీల నాయకులు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలి





- భద్రాద్రి జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశంలో డి.ఐ.జి ,ఎస్ఐబి సుమతి ఐపిఎస్

**భద్రాద్రి జిల్లా/ భద్రాచలం/ జనవరి.27/ అక్షరం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని డిఐజి సుమతి ఐపిఎస్ ఎస్ఐబి సూచించారు. హైదరాబాద్ నుండి భద్రాచ లంలోని ఐటిసి గెస్ట్ హౌస్ కు చేరుకున్న డిఐజి సుమతి ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో పార్లమెంట్ ఎన్నిక నిర్వహణ సమీక్షా సమావేశంలో పాల్గొన్న డిఐజి ముందుగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను జిల్లాలోని ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు నిషేధిత మావోయిస్టుల కదలికలపై సమాచారాన్ని సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పార్లమెంట్ ఎన్నికల దృశ్యా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. సీఆర్పీఎఫ్ బలగాలతో సమన్వయం పాటిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐబి ఎస్పీ బి.రాజేష్, 81బిన్ సీఆర్పీఎఫ్ కమాండెంట్ మనీష్ కుమార్ మీనా,141 సీఆర్పీఎఫ్ కమాండెంట్ రితేష్ థాకూర్, కొత్తగూడెం ఓఎస్డి టి.సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,151బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ అయోధ్య సింగ్ మరియు డిఎస్పీలు వెంకటేష్, రాఘవేందర్రావు, రమణ మూర్తి మరియు సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షల వలన శాస్త్రీయ విజ్ఞానం పెరుగుతుంది



**జఫర్ గడ్, జనవరి27, అక్షరంన్యూస్ :** చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షల వలన విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పెరుగుతుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా పరిశీలకులు మంగు జయప్రకాష్ అన్నారు. జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ కోరుకొప్పుల రాజు ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష జఫర్ గడ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనైనది. ఈ పరీక్షలకు మండలంలోని పది పాఠశాలల నుండి పాఠశాల స్థాయిలో విజేతలైన ముప్పై మంది విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జయప్రకాష్ గారు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షల వలన విద్యార్థుల్లో తార్కిక ఆలోచన అలవడుతుందని, మూఢనమ్మకాల పట్ల అవగాహన కలుగుతుందని, సృజనాత్మకత పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదిగి సమాజంలో ఉన్నతులుగా ఉండాలని చెప్పారు. మండల స్థాయిలో ప్రధమ స్థానంలో నిలిచిన తమ్మడపల్లి(జి) ఉన్నత పాఠశాల విద్యార్థులైన జి.అరవింద్ వర్మ,వి.శివకుమార్,కె.అఖిల్ ద్వితీయ స్థానంలో ఉప్పుగల్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.నిహారిక, ఈ.సాయితేజ,బి.నిహారిక లకు,తృతీయ స్థానంలో వెలుగు పాఠశాలకు చెందిన స్మీతి,అద్వైత,స్నేహలకు కూనూర్ గ్రామానికి చెందిన స్వచ్ఛంద సంస్థ సేవకుడు పల్లె రాజిరెడ్డి గారు షీల్డ్,మెడల్స్,విశ్వావతరణంనకు సంబంధించిన పుస్తకాలను అందజేశారు. అలాగే మండల స్థాయిలో పాల్గొన్న విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి,వి.శ్రీనివాస్, బాలప్రతాపరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సల్లావుద్దీన్,మనోహర్,శ్రీనివాస్ సరోజ, పద్మ మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ మతోన్మాద విధానాలపై పోరాడాలి



- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

**జఫర్ గడ్, జనవరి27, అక్షరంన్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలపై పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్రం బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం అనే నినాదంతో ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె కరపత్రాన్ని విడుదల చేశారు. మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న, కార్మిక, కర్షక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వల్ల వివిధ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్టులను తీసుకువచ్చి కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయకుండా రైతాంగ పోరాటాలతో వెనక్కి తీసుకున్న మూడు వ్యవసాయ చట్టాలను తిరిగి దొడ్డి దారిన అమలు చేయాలని కుట్ర చేస్తుందన్నారు.

జీఎస్టీ పనుల భారంతో లక్షలాది చిన్న చిన్న పరిశ్రమలు మూతపడి కోట్లాదిమంది కార్మికులు రోడ్డున పడ్డారు. దేశంలో నిరుద్యోగం తీవ్ర స్థాయిలో పెరిగిపోయిందన్నారు. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానము విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరగబోయే దేశవ్యాప్త గ్రామీణ బందులో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య

, సిపిఎం మండల కమిటీ సభ్యులు వడ్లకొండ సుధాకర్, సిపిఎం నాయకులు వేల్పుల చిన్న రాములు, పెద్ద రాములు ,కన్యబోయిన నాగయ్య, సిఐటియు మండల నాయకులు నల్ల తీగల శీను , డివైఎఫ్ఐ నాయకులు కాట శీను తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై ఆటో డ్రైవర్లకు అవగాహన

**- ట్రాఫిక్ నియమాలు పాటించాలి ఏసిపి నరసింహులు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ**

**పెద్దపల్లి టౌన్ జనవరి 27 అక్షరం న్యూస్:** రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఆటో డ్రైవర్ లకు రహదారి భద్రత ట్రాఫిక్ నియమాలు సురక్షితంగా గమ్యానికి చేరుస్తామన్న నమ్మకం ప్రయాణికులకు కల్పించుట రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు పాల్గొని డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు పాటించుట పై పలు సూచనలు చేశారు ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలను ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే మీ పై ఆధారపడిన మీ కుటుంబాలు ప్రయాణికులపై ఆధారపడిన వారి ఆ కుటుంబాలు ఆసరా కోల్పోయి రోడ్డున పడుతాయని అన్నారు పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదు అని అనారోగ్య కారణాల కన్న మానవ తప్పిదం అతివేగం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే యాక్సిడెంట్లు జరిగి ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారు అని అన్నారు ట్రాఫిక్ నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మీరు సురక్షితంగా ఉంటూ ప్రయాణికులను కూడా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయాలని తెలిపారు డ్రైవర్స్ త్రాగి నడపడం సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటివి చేయరాదని ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు తమ వాహనాలకు సంబందించిన ఆర్. సి,ఇన్సూరెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్ యూనిఫామ్ ఎప్పుడు వెంట ఉంచుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదా రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని ఏసీపీ నరసింహులు సూచించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## ముస్తాబాద్‌కు మల్లన్న సాగర్ నీటి విడుదల నేపథ్యంలో

# కాంగ్రెస్ శ్రేణుల ప్రత్యేక పూజలు

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-27(అక్షరం న్యూస్):** మల్లన్న సాగర్ నీరు ముస్తాబాద్ మండలానికి చేరుకున్న సందర్భంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మద్దికుంట లోని కెనాల్ వద్దకు వెళ్లి కొబ్బరికాయలు కొట్టి పూలు చల్లి ప్రత్యేక పూజలు చేశారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగువ మానెరు పరివాహక ప్రాంతాలకి నీరు అందించేందుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి నీటి పారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసి రైతులు వేసుకున్న పంటకు నీటిని విడుదల చేయాలని కోరిన నేపథ్యంలో మల్లన్న సాగర్ లోనీ నీటిని విడుదల చేయించారని తెలిపారు .కాంగ్రెస్ పార్టీ కి రైతుల పట్ల ఉన్న విశ్వాసం ఇదేనని వారికి మండల రైతుల తరపున కృతజ్ఞతలు తెలియచేశారు. కాంగ్రెస్ వస్తే కరెంటు రాదు నీళ్లు రావు అని బీఆర్ఎస్ నాయకులు వచ్చిన నీటిని చూసి అవగాహన చేసుకోవాలని హితవు పలికారు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను తప్పకుండా అందించి తీరుతాము అని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు, ప్రజలు టిఆర్ఎస్ నాయకుల మాయ మాటలు నమ్మకండి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉపాధ్యక్షులు గజ్జల రాజు ఏద్దండి మహేందర్ రెడ్డి ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు ప్యాక్స్ డైరెక్టర్ దేవయ్య సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి అన్నం శ్రీధర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్ మామిండ్ల ఆంజనేయులు కదిరే సత్యం గౌడ్ మిడిదొడ్డి భాను తదితరులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి- 27 అక్షరం న్యూస్:** క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా క్షయ వ్యాధి ఫోరం , చైల్డ్ డెత్ రివ్యూ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,లి బొగ్గు గనుల ఏరియా ఓపెన్ కాస్ట్, రామగుండం ఏరియాలో సర్వే నిర్వహించాలని ఆదేశిస్తూ, రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రి చెమటలు పట్టడం ఉన్న వారు తప్పకుండా క్షయ నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని అన్నారు. జీరో క్షయ కేసులు ఉన్న గ్రామాలను టి.బి. ముక్త్ గ్రామాలుగా గుర్తింపు వచ్చునట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు.

చిన్న పిల్లలు అకారణంగా చనిపోకుండా ఉండేందుకు ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు గ్రామాలలో గృహ సందర్శనకు వెళ్ళినపుడు %ఎదీచీఙ, ఎదీఙ% లో బాగంగా నవజాత శిశువులు, పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారిని ఆసుపత్రికి పంపాలని, ప్రమాద చిహ్నాలపై తల్లితండ్రు లకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వి. చంద్రమౌళి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శౌరయ్య, జిల్లా ఇమ్యూనైజెషన్ అధికారి డాక్టర్ పి. కృపా బాయి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె వి సుధాకర్ రెడ్డి, డాక్టర్ రవీందర్, ఐ ఆర్ సి ఎస్ జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్, ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ ప్రణీత్, అడిషనల్ డిఆర్డిఏ సునీత, గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్ శ్రీదేవి, న్యాయవాది డివిఎస్ మూర్తి, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, డిపిపిఎం కే ప్రభాకర్, ఎం పి హెచ్ ఇ ఓ - పి.రవీందర్, తదితర కమిటీ సభ్యులు పాల్గోన్నారు.



# మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ , కాలేజ్ వార్షికోత్సవం





**జ్యోతి నగర్ జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సప్తగిరి కాలనీలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరయ్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న సొసైటీ సేవలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి విద్యా యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ భావితరాల ఆదర్శంగా ఉండి దేశ అభివృద్ధికి లో భాగస్వామ్యులు కావాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సంస్కృతిక ప్రదర్శనలతో అదరగొట్టారు. వివిధ క్రీడలు సాంస్కృతిక పోటీలలో విజేతలైన విద్యార్థినీలకుద బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కార్పొరేటర్ మహంకాళి స్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీబీ నుండి కురాకుల ఔట్

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 27/ అక్షరం న్యూస్ :**

అంతా అనుకున్నట్లే జరిగింది ఎట్టకేలకు ఖమ్మం డీసీసీబీ చైర్మన్ పై బిఆర్ఎస్ సొంత పార్టీ సభ్యులు ప్రకటించిన అవిశ్వాసం నెగ్గింది. డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం పై పెట్టిన అవిశ్వాసం పై కాంగ్రెస్ డైరెక్టర్లు విజయం సాధించారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని వీవీ పాలెం పీఎసిఎస్ లో 13 మంది డైరెక్టర్లులో 11 మంది కూరాకులకు వ్యతిరేకంగా ఓటు వేశారు. ఇందులో కాంగ్రెస్ తో పాటు సిపిఐ బిఆర్ఎస్ సభ్యులు ఉన్నారు. వి వెంకటయ పాలెం సొసైటీ నుండి డైరెక్టర్ గా ఎన్నికై అక్కడి నుండి డీసీసీబీ చైర్మన్ గా కురాకుల నాగభూషణం పదవి పొందారు బిఆర్ఎస్ కు చెందిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు కూరాకుల నాగభూషణం ప్రధాన అనుచరుడుగా కొనసాగుతున్నారు. నాగభూషణం స్థానంలో అదే సొసైటీలో డైరెక్టర్ గా ఉన్న రావూరి సైదుబాబును వెంకటాయపాలెం పిఏసీఎస్ చైర్మన్ గా ఎన్నుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం. డీసీసీబీ చైర్మన్ రేసులో ఇప్పటికే ఆ బ్యాంక్ డైరెక్టర్లుగా ఉన్న తుపాకుల యలగొండ స్వామి తుళ్లూరు బ్రహ్మయ్యలు ఉండగా తాజాగా రావూరి సైదు బాబు పేరు ప్రధానంగా వినిపిస్తోంది. నాగభూషణాన్ని పదవినుండి దింపడంలో కీలక బాధ్యతలు చేపట్టిన వారిలో సైదుబాబు ఒకరి గా ఉన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అనుచరుడు బిఆర్ఎస్ పార్టీకి చెందిన రావూరి సైదుబాబు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ పార్టీకి రాజీనామా చేసి తుమ్మల నాగేశ్వరరావు విజయం కోసం పని చేశారు. మరోవైపు తాజా డీసీఎంఎస్ చైర్మన్ పదవిని కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన కొత్వాల్ శ్రీనివాస్ ఇవ్వడంతో డీసీసీబీ చైర్మన్ ఖమ్మం జిల్లా కు కేటాయించే అవకాశాలు ఉన్నాయని పార్టీ నాయకులు చెబుతున్నారు.



## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఊరుకునేది లేదు

**- సిపిఐ**

**జఫర్ గడ్, జనవరి27, అక్షరంన్యూస్ :** జఫర్గడ్ మండలంలోని కొనయచలం గ్రామ రెవెన్యూ శివారులో ఉన్నటువంటి భూమి సర్వే నెంబర్ 161 /c/2 లో 26 ఎకరాల 22గుంటలు భూమిని ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ పి ఐ మండల కమిటీ సందర్శించడం జరిగిందని పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మండల కార్యదర్శి జువారి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న అధికారులు పట్టి పట్టనట్టుగా ఉండటం సరైంది కాదని ఆయన అన్నారు కోనాయచలం గ్రామ రెవెన్యూ శివారులో ఉన్న భూమిపై గతంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి గుడిసెలు వేయించి భూ పోరాటాలు చేసిందన్నారు అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అన్యాక్రాంతంగా కెనాల్ వరద కాలువ మట్టిని తీసుకొచ్చి భూమిలో చిన్నచిన్న కుంటలను సైతం ఇప్పుడు చేసి ఆక్రమించుకుంటున్న వారిపై రెవెన్యూ అధికారులు చర్య తీసుకోకపోవడం సరైంది కాదన్నారు రెవెన్యూ అధికారులు పార్టీ నాయకులు అండ దండలతోనే అక్రమణా దారులు ప్రభుత్వ భూముల హద్దులను సైతం పెగిలించి ఆక్రమించుకుంటున్నారని ఆయన అన్నారు ఈ ప్రభుత్వంలోనైనా పేదలకు కోనయచలం ప్రభుత్వ భూమిని అర్హులైన వారికి పంచాలని వారిపై కేసులు పెట్టాలని లేనిపక్షంలో పోరాటాలు నిర్వహించి గుడిసెలు వేయించి పేదలకు పంచుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అజ్మీర శ్రీను రాములు రెడ్యా యాకూబ్ భానోత్ రెడ్యా దసురు బాలాజీ శ్రీకాంత్ రూప్ల నాయక్ జోగు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాం ను కలిసిన జేఏసీ నాయకులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 27(అక్షరం న్యూస్):** గవర్నర్ కోటాలో నూతనంగా ఎమ్మెల్సీగా నియమితులైన తెలంగాణ ఉద్యమ నాయకులు, ప్రొఫెసర్ కోదండరాం ను హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ నేతలు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని తన నివాసంలో కోదండరాం ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు పలు అంశాలపై చర్చించారు. హుస్నాబాద్ నియోజవర్గంలో త్వరలో నిర్వహించబోయే ఆత్మీయ అభినందన సభకు హాజరు కావలసిందిగా కోరారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఇందులో జేఏసీ నాయకులు కవ్వా లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, చెప్యాల ప్రకాష్, కూరపాటి నాగరాజు, చింతకింది శ్రీనివాస్, పచ్చిమట్ల శ్రీనివాస్, పోలోజు రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పరామర్శ...



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-27(అక్షరం న్యూస్):** ముస్తాబాద్జి మండలంలోని వంటకాలలో నల్ల బీములు అన్ని పేరు ప్రఖ్యాతులు తీసుకోవచ్చుకున్న బంధనకల్ గ్రామానికి చెందిన చిగురు రాములు గత వారం కింద గుండెపోటు తో మృతి చెందడం తో వారి కుమారుడు చిగురు నరేష్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావడంతో శనివారం. వారి కుటుంబాన్ని పోతుగల్ మాజీ మార్కెట్ కమిటీ పాలక వర్గాలు పరామర్శించారు .వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జానాబాయి, మాజీ వైస్ చైర్మన్ రాజమల్లు, మాజీ డైరెక్టర్లు ముత్యాల దేవేందర్, కొల పర్శ రాములు గౌడ్, కనిమేని పద్మా రెడ్డి, తాడపు సురేష్, గన్నే అంజయ్య, కుర్ర సావిత్రి సాయి తదితరులు ఉన్నారు

## వంగర ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 27 (అక్షరం న్యూస్):** ఉత్తమ పోలీస్ అధికారిగా గణతంత్ర దినోత్సవ వేడుకలలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా ఉత్తమ పోలీస్ అధికారి అవార్డు అందుకున్న వంగర ఎస్సై ని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వర్షాకాలంలో తీవ్ర తుఫానుల సందర్భంగా ప్రజలను అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కృషి చేసినందుకు,వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ పండుగలు, ఉత్సవాల సందర్భంలో ఏ రకమైన ఘర్షణ వాతావరణం జరగకుండా, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ అంకితభావంతో పనిచేశారని అన్నారు. ఉత్తమ పోలీస్ అధికారిగా వంగర ఎస్సై వెంకటేశ్వర్లు ను ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వంగర కాంగ్రెస్ పార్టీ నాయకులు వొల్లాల రమేష్, వంగర యూత్ కాంగ్రెస్ నాయకులు మర్రి దేవరాజ్, శ్రీరామోజు మొండయ్య, సీనియర్ నాయకులు గజ్జల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



**రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్/జనవరి-27(అక్షరం ):** ముస్తాబాద్ మండలం గోపాల్ పల్లె గ్రామ సర్పంచ్ జగ్గు నరేష్ మాతృమూర్తి లక్ష్మి శుక్రవారం మృతి చెందడం తో వారి కుటుంబాన్ని ముస్తాబాద్జడ్పీటీసీ గుండం నర్సయ్య ,సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ,బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు లు శనివారం పరామర్శించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితో పాటు, గోపాల్ పల్లె బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జగ్గా నరేష్ తదితరులు పరామర్శించారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయికి ఎంపికైన డిస్నీలాండ్ విద్యార్థులు



**హనుమకొండ, పరకాల, జనవరి 27, అక్షరం న్యూస్:** హనుమకొండ జిల్లా దామర మండల స్థాయిలో దామెరలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పరీక్షలో డిస్నీలాండ్ విద్యార్థులు సుంకరనేని శివాత్మక, మద్దూరి శ్రీకాంత్, రామంచ ఆదిత్య ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ బి. శోభారాణి, డైరెక్టర్లు డి. రాకేష్ భాను, దినేష్ చందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విద్యార్థులు వచ్చే నెల మూడో తేదీన నిర్వహించే జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలలో పాల్గొంటారని జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బలుగు లక్ష్మీ నివాసం అభినందించారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీలలో 8 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసినట్లు సైన్స్ అధికారి శ్రీనివాస్ చెప్పారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దపల్లి సిఐగా క్రిష్ణ



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 27 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పోలిస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా క్రిష్ణ ను నియమిస్తూ శనివారం ఐజి కార్యాలయం నుండి ఆదేశాలు వచ్చాయి. సిఐ క్రిష్ణ ఇప్పటివరకు లక్షెట్టిపేట సిఐగా విధులు నిర్వర్తిస్తున్నారు .ఇక్కడ పని చేస్తున్న అనిల్ కుమార్ ను ఐజి కార్యాలయంలో అటాచ్ చేసారు ఆది సోమ వారాల్లో క్రిష్ణ సిఐ గా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

## ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంసా అందుకున్న ఎన్టిపిసిఎస్ఐ జీవన్



**జ్యోతి నగర్ జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి జీవన్ రిపబ్లిక్ డే సందర్భంగా పెద్దపల్లిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతులకు విధిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. గత సంవత్సర కాలంగా ఆయన చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించి పోలీస్ శాఖ ఆయనకు ఉత్తమ అధికారిగా ఎంపిక చేసింది. ఇటీవల వచ్చిన వరదల్లో ఎన్టిపిసి లో ప్రమాదంలో చిక్కుకున్న బాలికలను రక్షించిన ఆయనకు ఇప్పుడు ప్రశంస లభించినట్టు తెలిసింది. ఈ సందర్భంగా ఆయనను పలువురు పోలీసులు సిబ్బంది అభినందించారు .

## ఘనంగా సీనియర్ పాత్రికేయమిత్రుని కూతురి జన్మదిన వేడుకలు...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ/ జనవరి - 27 (అక్షర న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ జర్నలిస్టు సంక్షేమ సంఘం యూనియన్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియూ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత వొడ్యాల హరిత వేణు దంపతుల కూతురు వన్షిక పటేల్ జన్మదిన వేడుకలు మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చిన్నారి వన్షికచే కేక్ కట్ చేయించి అన్నార్తులకు, పేదలను మరియూ యాచకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.

చిన్నారి తండ్రి వేణు మాట్లాడుతూ మన ఇంట్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకునే కన్న ఇలా ట్రస్టు ఆధ్వర్యంలో అన్నార్తుల మధ్య జన్మదిన వేడుకలు చేసుకోవడం ఆనందంగా ఉంది అని, గత రెండు సంవత్సరాలుగా ట్రస్టు ద్వారానే పిల్లల జన్మదిన వేడుకలు నిర్వహించు కొంటున్నామని ఈ అవకాశం కల్పించిన ట్రస్టు వారికి కృతజ్ఞతలు అన్నారు.

ఈ కార్యక్రమంలో వొడ్యాల వేణు కుటుంబ సభ్యులతో పాటు ట్రస్టు సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక ఆర్.సీ.ఇంచార్జి గజ్జెల శ్రీనివాస్, పొలాస రాజేందర్, చల్లా సత్తయ్య, సగ్గు రాహుల్ మరియూ వీరగొని ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో విలేకరి ఇల్లు దగ్ధం





- బూడిదైన వస్తు సామాగ్రి
- నష్టాన్ని అంచనా వేయని స్థితిలో బాధితులు

**హనుమకొండ, పరకాల, జనవరి 27, అక్షరం న్యూస్:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పరకలలో ఒక విలేకరిల్లు దగ్ధమైన సంఘటన శనివారం పరకాల పట్టణంలో ఆకుల వాడలో జరిగింది. ప్రధానంగా షార్ట్ సర్క్యూట్ ఫ్రీజ్ ఉన్న గదిలో సంభవించినట్లు చెబుతున్నారు. ఈ సంఘటనలో గదిలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలికపోవడం గమనార్హం. అది గనక పేలినట్లయితే చుట్టుపక్కల ఇండ్లలో కూడా ప్రమాదం సంభవించేది అని చర్చించుకుంటున్నారు. బాధితుడు ప్రముఖ దినపత్రికలో విలేకరి పరశురాం సంఘటన జరిగిన సమయంలో ఇంట్లో లేకపోవడంతో కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో చుట్టుపక్కల వాళ్ళు వచ్చి మంటలను అర్పారు. ఫైర్ ఇంజన్ సమాచారంతో ఫైర్ ఇంజన్ మంటలను అదుపులోకి వచ్చాయి. జరిగిన సంఘటనతో కుటుంబ సభ్యులు షాక్ కై గురై ఏం జరిగిందో చెప్పనని దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు.

# క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేసిన సర్పంచ్ సుమన్...!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ/ జనవరి - 27 (అక్షర న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నాగాయపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ తంపుల సుమన్ చేతుల మీదుగా క్రీడాకారులకు టీ షర్ట్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఈ రోజుల్లో చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని దాంతోపాటు మానసిక ఆనందాన్ని వర్తింపజేస్తాయని శారీరిక దృఢత్వం పెరుగుతుందని ఆరోగ్యంగా ఉంటారని తమకు సంబంధించిన ఆటల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములై రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు ఒక ప్రత్యేక క్రీడాకారుడిగా గుర్తింపు తెచ్చుకొని మన గ్రామాన్ని ఉన్నత స్థానంలో నిలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చెట్టిపల్లి నరేష్ యువకులు శ్రీకాంత్, శ్యామ్,అభి,శ్రీకర్,బన్నీ క్రీడాకారులు గణేష్,మనితేజ్, శివ,చరణ్,మహేష్, బన్నీ,చింటూ,ప్రణయ్,అమిత్, వర్షిత్,బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# గంగాదేవిపాడు సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తూము వీరభద్రరావు..





**ఖమ్మం/ తల్లాడ జనవరి 27 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని గంగదేవిపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా తూము వీరభద్రరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో ఆయన నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన రాయల వెంకట శేషగిరిరావు పై అనర్హత వేటుపడటంతో ఆయన స్థానంలో వీరభద్ర రావు బాధ్యతలు చేపట్టాలని ప్రభుత్వం నుండి ఉత్తర్వులు నిలబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కారంలో ముందు ఉంటానన్నారు. సొసైటీ సభ్యులందరినీ కలుపుకుపోయి రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే రాయితోలను అందించేందుకు కృషిచేస్తానన్నారు.
అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన తూము వీరభద్రరావును గ్రామస్తులు, సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ జంగా చిన్న వెంకట్ రెడ్డి, వైరా మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, సెక్రెటరీ రాకేష్, రాంబాబు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, నాగుల్ మీరా, తూము లక్ష్మణరావు, రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి...

- సెల్ ఫోన్ మాట్లాడుతూ,మద్యం సేవించి,నిద్ర మత్తులో వాహనాలు నడపవద్దు..
- విలువైన ప్రాణాలను కాపాడుకోవాలి..
- వైరాలో సత్తుపల్లి ఇన్చార్జి ఎంవీఐ వెంకటపుల్లయ్య



**ఖమ్మం/వైరా జనవరి 27 (అక్షరంన్యూస్):** వాహనాల డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను తమ వంతు బాధ్యతగా పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి కృషి చేయాలని వైరా ఇంచార్జి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య పేర్కొన్నారు. శనివారం వైరా ఎంవీఐ కార్యాలయంలో ఆయన కార్యాలయంనకు వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారికి రోడ్డు భద్రత మాసోత్సవాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణాలు చేసేటప్పుడు కచ్చితంగా జాగ్రత్తలను పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు డ్రైవర్ తో పాటు వెనుక కూర్చున్న వ్యక్తికి కూడా హెల్మెట్ ఎంతో అవసరమన్నారు. కారులో వెళ్లేటప్పుడు తప్పకుండా సీటు బెల్టును వాడాలన్నారు. ముఖ్యంగా ,
సెల్ ఫోన్ మాట్లాడుతూ,మద్యం మత్తు, నిద్ర మత్తులో,అలసటతో..ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాల నడపకూడదన్నారు .ఆ సందర్భంలో మానసిక పరిస్థితి తను నడుపుతున్న వాహనంపై నియంత్రణ కోల్పోయి..రోడ్డు ప్రమాదాలకు కారకుడై తనతో పాటు తోటి రోడ్డు వినియోగ దారుల విలువైన ప్రాణాలను బలిదీస్తున్నారని ..తద్వారా తమ కుటుంబంతో పాటు ఇతరుల కుటుంబ సభ్యులకు తీరని వ్యధని మిగిలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రోడ్డుపక్కన ఉన్న సిగ్నల్స్ ను వాటి విలువను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిగ్నల్స్, సూచిక బోర్డులను అనుసరించుట ద్వారా కూడా కొన్ని ప్రమాదాలను అరికట్టవచ్చునన్నారు. మూల మలుపులు వద్ద వేగం తగ్గించి ,హార్న్ ను ఉపయోగించాలి ,ఇరుకు వంతెన మీద ఓవర్ టేక్ చేయరాదు. ఓవర్ టేక్ చేయునప్పుడు ,రోడ్డు ఒక వైపు నుండి మరొక వైపుకు దాటు నప్పుడు మిగిలిన వాహనాల వేగాలను గమనిస్తూ ..ప్రమాదాలకు ఏమాత్రం ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు,అతివేగంతో వాహనాలు నడుపడం చాలా ప్రమాదం అన్నారు. అదేవిధంగా ఎక్కడైనా ప్రమాదాలు జరిగి ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉంటే వారికి వెంటనే ప్రధమచికిత్సతో పాటు 108, 101, 104లకు సమాచారం అందించి వారి ప్రాణాలను కాపాడిన వారవుతామన్నారు.
ఒక వ్యక్తి ప్రమాదం చనిపోతే ఆ కుటుంబానికే కాకుండా దేశానికి మానవ వనరుల రూపంలో ఎంతో నష్టం జరుగుతుందన్నారు. వీటన్నిటిని గమనించి వాహనాలు నడపాలని సూచించారు. మన ప్రాణాలలో కాపాడటంతో పాటు ఎదుటి వచ్చే వారి ప్రాణాలను కాపాడటానికి సహకరించాలన్నారు. ఈ మాస ఉత్సవాలు
ఈ నెల 15 నుండి ఫిబ్రవరి 14 వరకు నెల రోజులు పాటు లారీలు,ఆటోలు,మోటారు క్యాబ్ లు,మ్యాక్సి క్యాబ్ లు విద్యా సంస్థల బస్సుల డ్రైవర్లకు,స్కూల్స్, కాలేజీల విద్యార్థులకు, యువతకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సూచనలపై వాహనాలు డ్రైవర్లందరూ అవగాహన కలిగి ఉండి వాహనాలు నడిపించేటప్పుడు తప్పకుండా పాటించి రోడ్డు ప్రమాదాలు నివారణకు తమ వంతు బాధ్యతగా కృషి చేయలన్నారు.

## చెకుముఖి పోటీల్లో బంధనకల్ విద్యార్థుల ప్రతిభ

- జిల్లా స్థాయి కి ఎంపిక



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-27(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రం లోని పాఠశాలలలో నిర్వహించిన చెకుముఖి మండల స్థాయి సైన్స్ సంబరాల్లో భాగంగా నిర్వహించిన పోటీలలో జడ్పీ హెచ్ ఎస్ బందనకల్ పాఠశాల విద్యార్థులు బిపి.ప్రణవిబి ... బిఏం.లాస్యప్రియబి ,బిఅశ్వంత్ రెడ్డిబి లు మండల స్థాయిలో ప్రథమ బహుమతిసాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ , ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## సింగరేణిలో కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ :ఎం.డి.రజాక్





**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.27/ అక్షరం న్యూస్:** సింగరేణిలో కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తామని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం. డి.రజాక్ మరియు కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పీతాంబర స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపారు.కొత్తగూడెం ఏరియా , కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ లుగా పదవి భాద్యతలను తమ మీద నమ్మకంతో నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, సింగరేణిలో కార్మికుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తామని ,ఐఎన్టియుసి నిర్ణయాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి, ఐఎన్టియుసి కి పేరు తెచ్చేలాగా పనిచేయాలని, ప్రతిక్షణం కార్మికపక్ష వహించాలని కోరారు .ఎలాంటి సందర్భంలోనైనా కార్మికులకు సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామని, సింగరేణి అభివృద్ధికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తమకి వైస్ ప్రెసిడెంట్ అవకాశం ఇచ్చిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఐఎన్టియుసి ఆల్ ఇండియా ప్రెసిడెంట్ సంజీవ రెడ్డి , సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, త్యాగరాజన్ , తంబురి దయాకర్ రెడ్డి , తూమ్ చౌదరి , అల్ల మురళి , నాగేంద్ర త్రివేది కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ అధికారి అవార్డు అందుకున్న ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి..



**ఖమ్మం/ వైరా జనవరి 27 (అక్షరంన్యూస్):** వైరా మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ కర్ణాకర్ రెడ్డి ఉత్తమ అధికారిగా ఎంపికై ప్రశంస పత్రాం గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతుల మీదగా అందుకున్నారు ,పరిపాలన విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రజలకు మరింత దెగ్గర ఉండి సమస్యలు పరిష్కరిస్తున్న మండల పరిషత్ అధికారి కరుణాకర్ రెడ్డి అవార్డు తీసుకోనడం పట్ల మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ఇటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు .శుభాకాంక్షలు తెలిపారు.

## తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

- మేయర్ మహేందర్ గౌడ్
- ఆధారాలు ఉంటే నిరూపించాలి : మహేందర్ గౌడ్
- రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. : మహేందర్ గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 27/ అక్షరం న్యూస్ :** ప్రజాధనాన్ని సక్రమంగా వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ అన్నారు. గత మూడు రోజులుగా పత్రికల్లో 22వ డివిజన్ ఆదర్శనగర్ కమ్యూనిటీహాల్‌కు సంబంధించి శిలాఫలకం విషయంపై వస్తున్న అసత్య ప్రచారాలపై స్పందించారు. శనివారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ మహేందర్‌గౌడ్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కమ్యూనిటీ హాల్‌తో పాటు ఇంకా ఆరు కమ్యూనిటీహాల్స్‌కు సంబంధించిన మొత్తం పనులను కలెక్టర్ ఆదేశాలతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా పనులు చేపట్టవలసిందిగా కలెక్టర్ ప్రొసిడింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. కమ్యూనిటీహాల్ మొత్తం వ్యయం రూ.40 లక్షలు కానీ పంచాయతీరాజ్ శాఖ వారికి 50 శాతం ఇవ్వడం జరిగిందన్నారు. ఎక్కడ కూడా అవినీతికి తావులేకుండా పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని, ఈ విషయంలో తనపై చేస్తున్న అసత్య ప్రచారాలు ఆధారాలతో నిరూపిస్తే నేను ఏ చర్యకైనా సిద్ధమన్నారు. ఒక వేళ నిరూపించని పక్షంలో వాళ్లు కూడా పదవికి రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు. అధికారులతో కలిసి క్లారిటి ఇప్పించడంతో పాటు పనులకు సంబందించిన ఫైల్‌ప్రతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.శరత్‌చంద్ర, మున్సిపల్ ఇంజనీరింగ్ ఎస్ఈ శివానంద్, డిఈ యాదయ్య, ఏఈఈ రాజకుమార్, కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోకరి సురేష్‌గౌడ్,న పాపయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రభుత్వ విప్ భేటి

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ/ జనవరి - 27 (అక్షర న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,బీసీ సంక్షేమ %ぁ% రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, పంచాయతీరాజ్ %ぁ% గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క,ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారులు వేం నరేందర్ రెడ్డి వార్లతో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్. సిరిసిల్ల,వేములవాడ నియోజకవర్గ సమస్యలపై ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.



### సాగునీటి పై ప్రత్యేక దృష్టి..

- ప్రభుత్వం సాగునీటి పై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు.. కథలాపూర్,మేడిపల్లి,భీమారం మండల ప్రజల తాగు, సాగునీటికి ఎంతో ఉపయోగపడే కలికోట సూరమ్మ చెరువు కుడి,ఎడమ కాలువల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరారు..
- వేములవాడ రూరల్ మర్రిపెల్లి గ్రామంలోని మర్రిపల్లి చెరువు, కోనరావుపేట మండలంలోని లచ్చంపేట చెరువులను రిజర్వాయర్ లుగా మార్చడానికి నిధులు విడుదల చేయాలని కోరారు.
- భీమారం మండలం గోవిందారం చెరువులోకి పోతారం రిజర్వాయర్ నుండి పైప్ లైన్ ద్వారా నీటిని విడుదల చేయాలని కోరారు..
- సిరిసిల్ల జిల్లా పరిధిలో ఎగువ మానేరు 9వ ప్యాకేజ్ పనులు వెంటనే ప్రారంభించాల్సిందిగా కోరారు..

### విద్యాపై ప్రత్యేక దృష్టి..

- అగ్రహారం డిగ్రీ కళాశాలలో బాలికల వసతిగృహం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.

### ఆలయ అభివృద్ధి కొరకు ప్రత్యేక ప్రణాళిక..

- దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి కొరకు, వేములవాడ పట్టణంలో జరిగే అభివృద్ధి పనులకు,వి టి డి ఏ(వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ)పరిదిలో జరిగే అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని కోరారు..
- త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది..

# మరి కొద్ది రోజుల్లో రెండు గ్యారెంటీల అమలు..







- ప్రశ్న పత్రాలు లీక్ కాకుండా, పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు..
- రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నాం..
- తెలంగాణ ప్రజల కలలు ఆకాంక్షలు నిజం చేస్తాం..
- సంపద సృష్టిస్తాం సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతాం..
- విద్యా వైద్యం ఉద్యోగ ఉపాధి మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట...
- మధిరలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం/తల్లాడ జనవరి 27 (అక్షరంన్యూస్):** బిఆర్ఎస్ కు దిమ్మ తిరిగే విధంగా మరి కొద్ది రోజుల్లో రెండు గ్యారెంటీలను అమలు చేయబోతున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం ఖమ్మం జిల్లా మధిర మండలం బయ్యారం, నిధానపురం, చిలుకూరు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆవాక్కులూ చవాక్కులు పేల్చుతున్న బిఆర్ఎస్ నాయకులకు మరో రెండు గ్యారంటీలు అమలు చేసి దిమ్మ తిరిగే సమాధానం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వబోతున్నదని వెల్లడించారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల కోసం టిఎస్ పిఎస్ సి ప్రక్షాళన మొదలైందన్నారు. చైర్మన్ తో పాటు కమిటీ సభ్యుల నియామకం పూర్తి చేశామని, ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ప్రకటించిన విధంగానే ఉద్యోగాల నియామకం చాలా పారదర్శకంగా, ప్రశ్న పత్రాలు లీకు కాకుండా పకడ్బందీగా చేపడతామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలకు కల్పించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారని చెప్పారు. గత పది సంవత్సరాలుగా మెరుగైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న పేదలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచామన్నారు. సంపద సృష్టించడానికి ప్రజా ప్రభుత్వంలో ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా ప్రణాలికలు తయారు చేసి ప్రజల ముందు పెడతామన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగంగా వ్యవసాయం, ఇరిగేషన్, ఐటి, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి పాటు పడతామని వివరించారు.విద్యా, వైద్యం,ఉద్యోగ, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనకు ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనలో పెద్ద పీట వేశామన్నారు.ధనిక రాష్ట్రాన్ని గత పాలకుల చేతుల్లో పెడితే అప్పుల పాలు చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక ఆరాచకంపై అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేసి ప్రజలకు వాస్తవ విషయాలు చెప్పామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర సంపదను లూటీ చేసి లక్షల కోట్ల అప్పుల భారం మోపినప్పటికీ, అప్పుల్లో కూరుకు పోయిన ఈ రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రజల పన్నులతో వచ్చే ప్రతి పైసా ప్రజలకే పంచుతామని, ఎన్నికల్లో ప్రకటించిన విధంగా 6 గ్యారంటీలు తప్పని సరిగా అమలు చేస్తామన్నారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ ప్రజల కలలు నిజం చేయడానికి రాష్ట్రంలో ఉన్న వనరులతో సంపద సృష్టించి, సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతామన్నారు. గత ప్రభుత్వంలో మంత్రుల పర్యటన సందర్భంగా విపక్ష నాయకులను పోలీస్ స్టేషన్లో బంధించే వాళ్లని ఇప్పుడు ఆ పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో లేదన్నారు. "ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే వాళ్ళు ఉండాల. ప్రతిపక్షాలు ఉండాలి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజల సమస్యలను ప్రస్తావించడానికి ప్రతి పక్షాల కోసం ధర్నా చౌక్ ను తెరిపించామన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం అంటే ఇదే అని పేర్కొన్నారు. ప్రభుత్వంలోని ప్రతి సంస్థ, వ్యవస్థ, ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ప్రతి పౌరుడు ఇవన్నీ నా కోసమే అనే భావన కల్పించే విధంగా ప్రజాపాలన అందిస్తామన్నారు.పెత్తందారి పోకడలతో కాకుండా ప్రజలకు జవాబుదారీగా పనిచేయడమే ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు ఉన్నటువంటి స్వేచ్ఛను గత ప్రభుత్వం హరించడంతో భయం భయంగా బతికారని, ప్రభుత్వాన్ని అడిగితే కేసులు నిలదీస్తే నిర్బంధం పెడుతూ నియంతృత్వ పాలన సాగించిన గత ప్రభుత్వానికి చరమగీతం పాడి మార్పు కోరుకున్న ప్రజలు ప్రజా ప్రభుత్వం తెచ్చుకున్నారని వివరించారు. మార్పు కావాలని కోరుకొని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్న ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా వెన్నులో భయం పెట్టుకొని ప్రజాపాలన అందిస్తామన్నారు.ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట చేసిన పాదయాత్రలో వచ్చిన సమస్యల పరిష్కారం కొరకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ప్రకటించడంతో మరికొన్ని సమస్యలు పరిష్కరించడానికి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చుతామని చెప్పారు.ఎమ్మెల్సీగా మధిర నియోజకవర్గంలో ప్రగతి యాత్ర చేసిన సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను 2009లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మేజర్ గా పరిష్కరించామని గుర్తు చేశారు. చిలుకూరు గ్రామంలో మోడరన్ లైబ్రరీ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. డొంక రోడ్ల మరమ్మత్తులు ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డిప్యూటీ సీఎం ప్రజలకు భరోసా ఇచ్చారు



### ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షునిగా సదయ్య



**శంకరపట్నం/కరీంనగర్/జనవరి 27( అక్షరం న్యూస్):** ముదిరాజ్ సంఘం జిల్లా డైరెక్టర్ అరిగే ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం నాడు శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం యొక్క గ్రామ శాఖ కమిటీని ఎలక్షన్ అధికారి సెలవేని తిరుమలరావు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా నేదురు సదయ్య ఉపాధ్యక్షునిగా నేదురు రమేష్ సెక్రటరీగా బొజ్జ సంపత్ డైరెక్టర్స్ గా బొజ్జ రాజయ్య నేదురు రాకేష్,అరిగే సతీష్, నేదురు లచ్చయ్య,నేదురు రాకేష్, నేదురు రాజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా డైరెక్టర్ అరిగే ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలను ప్రశ్నించాలని మత్స్యకారుల ఎదుగుదలకు సంఘం ముందుండి తోడ్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేశారు.

### ఎమ్మెల్సీ గా ప్రొఫెసర్ కోదండరాం నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ తొలి మలిదశ ఉద్యమ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా సెక్రెటరీ డి. రామకోటం రాజు



**ఖమ్మం/ తల్లాడ జనవరి 27 (అక్షరంన్యూస్):** ఎమ్మెల్సీ గా ప్రొఫెసర్ కోదండరాం నియామకం పట్ల తల్లాడ మండలం తల్లాడ గ్రామానికి చెందిన తెలంగాణ తొలి మలిదశ ఉద్యమ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ జిల్లా సెక్రెటరీ డి. రామకోటం రాజు హర్షం వ్యక్తం చేసారు. హైదరాబాద్ లో వారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామకోటం రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం అమరులైన 1200 మందిని గుర్తించడానికి బి.ఆర్. యస్ ప్రభుత్వానికి పది సంవత్సరాలు సరిపోలేదని, అమరులైన వారి కుటుంబాల ఆత్మ గోషించిందని, వారు అన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అమరుల పట్ల మరియు ఉద్యమకారుల పట్ల చిత్తశుద్ధితో ఉందని అన్నారు. అదేవిధంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలము మరియు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అంతేకాకుండా ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర ఎనలేనిదని వారు పేర్కొన్నారు.

### రావులమ్మకు నివాళులర్పించిన సర్పంచ్ కొమ్మినేని ప్రభాకర్ రావు...



**ఖమ్మం/తల్లాడ జనవరి 27 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల పరిధిలోని తెలగవరం గ్రామానికి చెందిన గొల్లమందల రాములమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అంజనాపురం గ్రామ సర్పంచ్ కొమ్మినేని ప్రభాకర్ రావు ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు తూము శ్రీనివాసరావు, వారాల అజయ్, వీరయ్య, గొల్లమందల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఉన్నారు.

### ఎస్సీ కమ్యూనిటీ భవననికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 27(అక్షరం న్యూస్ ):** ఓదెల మండలం ఉప్పరపల్లి గ్రామంలో సి డి పి నిధులు దాదాపు ?5 లక్షల తో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావు ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటిసారి గ్రామానికి వచ్చిన విజయరమణ రావు కి ఘన స్వాగతం పలికి పూలమాలలు శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలలో ఉప్పరపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అదేవిధంగా సీఎం. రేవంత్ రెడ్డి కృషితో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పల్లె ఓదెలు ఉప సర్పంచ్ ఎంపీటీసీ, గొపు లావణ్య నారాయణ పల్లె రామరాజు వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, హరికంత్, రంరాజ్, రాజయ్య,గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

### దర్గాలో ప్రత్యేక పార్ధనలు చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** తాజోద్దీన్ బాబా జన్మదినం సందర్భంగా సప్తగిరి కాలనిలోని దర్గాలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ప్రత్యేక పూజలు జరిపి చాదర్ కప్పి, జెండా ను ఎత్తారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం దర్గాలో ప్రతేక పార్ధనలు చేసిన రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... బాబా ఆశీర్వదంతో రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖ: సంతోషలతో ఉండాలని కోరారు.

### వెంకటేశ్వరస్వామి ఆలయంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయినిప్రత్యేక పూజలు



**హన్మకొండ జిల్లా /నియోజకవర్గం /అక్షరం న్యూస్ :** 58వ డివిజన్ 100 ఫీట్ రోడ్ లో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. హన్మకొండలోగాలా 58 వ డివిజన్ 100 ఫీట్ రోడ్ లో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా గెలిచి మొదటి సారిగా దేవాలయానికి వచ్చిన సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి పట్టు వస్త్రాలు పెట్టి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, డివిజన్ అద్యక్షుడు తాళ్ళపల్లి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు అనుకోటి పున్నం, కోటేశ్వర్ రావు, తాళ్ళపల్లి రవీందర్ (%జీఖ%) మండల సమ్మయ్య, రాజేశ్వర్ రావు, తాళ్ళపల్లి మేరీ, మాట్టేపల్లి మోహన్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్ కంటి హాస్పటల్‌కు ఇంటర్నేషనల్ గుర్తింపు...

**- కదిలోచ్చిన మానవత్వం కళ్ళల్లో వెలుగులు నింపిన దాతృత్వం...**

**- వైరా లయన్స్ ఐ హాస్పిటల్‌లో నిరుపేదల అండగా కంటి సేవలు..**





**ఖమ్మం/ వైరా జనవరి 27 (అక్షరంన్యూస్):** వైరా లయన్స్ ఐ కంటి హస్పటల్ పేదలకు అభాగ్యులకు అండగా ఉంటూ ఎంతోమందికి కంటి వెలుగులు ప్రసాదించిన లయన్స్ ఐ హాస్పిటల్ సేవలు కు లయన్స్ ఇంటర్నేషనల్ లో గుర్తింపు లభించిందని లయన్స్ ఐ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ 2007లో ఆరంభమైంది. కుతుంబాక కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మణుగూరు క్లబ్ వారి సౌజన్యంతో మొదలైన లయన్స్ క్లబ్ వైరా సభ్యుల సహకారంతో లయన్స్ ఐ హాస్పటల్ నిరుపేదలకు అండగా ఉంటూ కంటి సేవలను

గత 15 సంవత్సరాలుగా అందిస్తోంది గతంలో కాకినాడ వారి సహకారంతో పది నుంచి 14,000 వరకు కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. 201%ూ% వైరా లయన్స్ ఐ కేర్ విజన్ సెంటర్ ఆరంభించి వైద్యానికి సంబంధించిన సేవలు ప్రారంభించారు. 2014లో తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కాకినాడకు రాకపోకలు ఆపరేషన్లు నిర్వహించడం కష్టంగా ఉండేది. మొదట్లో ఒక అద్దె భవనంలో కంటి సేవలను అందించారు ఆ తర్వాత క్రమంలో వైరాలోనే కంటికి సంబంధించిన పూర్తి వైద్య సేవలు అందించాలని నిర్ణయించారు 2016లో లయన్స్ ఐ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తల్లిదండ్రులైన కాపా గోపాలరావు ఆదిలక్ష్మి దంపతుల ఉచిత స్థలంను

కంటి హాస్పటల్ కు ఇచ్చి వారి దాతృత్వం చాటుకున్నారు. 2018 ఆనాటి గవర్నర్

డాక్టర్ కాపా మురళి కృష్ణ ఆధ్వర్యంలో లయన్స్ ఐ కేర్ హాస్పిటల్ ప్రారంభించారు 200 క్రట్యాక్ట్ నిర్వహిస్తూ ఉన్నారు. లయన్స్ విద్యానగర్ లో ఉన్న హాస్పిటల్ కు పేషెంట్లకు వైరా బస్టాండ్ నుండి హాస్పిటల్ వరకు ఉచిత వెహికల్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. కంటి హాస్పిటల్ చైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సీనియర్ ఆప్తోమెట్రఇస్ట్ ఉండ్రు శ్యాంబాబు ,డాక్టర్ శ్రీధర్ గౌడ్, కృష్ణ చైతన్య అయేషా ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ నిర్వహిస్తున్నామని మా కంటి హాస్పటల్ నందు అడ్వాన్స్ ఫ్యాకో మిషన్ లేజర్ ద్వారా కంటి శుక్లాలు ఆపరేషన్ నిర్వహిస్తున్నామని కోయకుండా టెరిజియమ్ ఆపరేషన్ అత్యాధునిక మరల రాకుండా గ్రాఫ్ట్ ద్వారా పద్ధతిలో చేస్తున్నామని కంటి ఆపరేషన్ తర్వాత వచ్చే పొర పిసిఓను లేజర్ ద్వారా తొలగిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేకించి పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లాలో ఉన్న లయన్స్ క్లబ్బుల సహకారంతో పరీక్షలు నిర్వహించి పేషెంట్స్ కూడా వైరా ఐ హాస్పటల్ పంపిస్తున్నారని మురళీకృష్ణ తెలిపారు. షుగర్ వ్యాధిగ్రస్తులకు డయాబెటిక్ రేటినోపతి నిర్ధారణ రీతిన చెకప్ కూడా చేస్తారని మా కంటి హాస్పిటల్ నందు అనుభవజ్ఞులు అయిన డాక్టర్ బృందం చే సంపూర్ణ కంటి వైద్యం లభిస్తుందని అన్నారు. అనేక గ్రామాల్లో క్యాంపులు నిర్వహిస్తున్నామని అవసరమైన వారికి వైరా కంటి ఆస్పత్రిలో ఆపరేషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు.



రెండు తెలుగు రాష్ట్రాల్లో నుండి అనేక గ్రామలనుండి మా హాస్పటల్ కు పేషెంట్లు వస్తున్నారని తెలిపారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం నిరుపేదలకు ఉచితంగా కంటి అద్దాలు కూడా అందిస్తున్నామని. తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో గత 15 సంవత్సరాలుగా హాస్పిటల్ నందు నిరంతర సేవలు అందిస్తున్నామని డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. లయన్స్ ఐ కేర్ హాస్పిటల్ కు ఎల్ సి ఎఫ్ సపోర్టు ఉంటే కార్పొరేట్ స్థాయిలో సేవలందించి రెటినోపతి అడ్వాన్స్ పరీక్షలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ క్రమంలో నిరుపేదలకు అండగా అనేకమందికి వెలుగులు నింపిన వారి ద్రాతృత్యం అతి తక్కువ ఫీజుతో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్న లయన్స్ ఐ కేర్ హాస్పిటల్ కు అరుదైన అవకాశం లభించింది. జనవరి 27 28 ముంబై నగరంలో గివ్ కంక్లేవ్ లో వైరా లయన్స్ కంటి ఆసుపత్రి స్టాల్ ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇండియా ఎల్ సి ఓ ఐ ఒక సామాజిక స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 49 కార్పొరేట్ల సహకారంతో 150 లయన్స్ పర్మినెంట్ ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్నారు. ముంబైలో అందులో భాగంగా జిల్లాలో ఉన్న పర్మినెంట్ ప్రాజెక్ట్ అయిన లయన్స్ ఐ హాస్పిటల్ కు అరుదైన అవకాశం లభించటంతో స్టాల్ ఏర్పాటుకు అనుమతి లభించడం ఈ రకంగా ఇంటర్నేషనల్ స్థాయిలో హాస్పిటల్ గుర్తింపురావడం పట్ల వైస్ డిస్టిక్ గవర్నర్ 2 లయన్ నంబూరు మధుసూదన్ రావు రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ గౌడ్ లయన్స్ జిల్లా కమిటీ సభ్యులు గజ్జల కృష్ణమూర్తి నూకల ప్రసాద రావు నూకల శ్రీనివాసరావు, రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి వనమా విశ్వేశ్వరరావు మాదినేని దుర్గ ప్రసాద్ పుప్పాల అనంతరామయ్య, కొల్లా రాంబాబు, రంగా సత్యనారాయణ, శ్రీధర్ పులి కృష్ణార్జున రావు, కొత్తా వెంకటేశ్వరరావు రాయపూడి వెంకటేష్, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్ రాయి, వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావు, చింతలపూడి వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు అబ్బూరి రమేష్, గ్రేట్ విజన్ అధ్యక్షులు వుండ్రు వరలక్ష్మి, కొరకొప్పుల దివ్యల ఎఫ్ డబ్ల్యూ సి కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి తదితరులు అభినందనలు తెలియజేశారు.




# చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు లాప్‌టాప్‌లు పంపిణీ..





**- వ్యవసాయ సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..**

**ఖమ్మం/ తల్లాడ జనవరి 27 (అక్షరంన్యూస్):** చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదగా తుమ్మల క్యాంప్ ఆఫీసులో శనివారం అంధ విద్యార్థులకు లాప్టాప్ ల పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అంధవిద్యార్థులకు సేవ చేయడం గొప్ప విషయం అన్నారు.

గతంలో కూడా చేతన ఫౌండేషన్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేసే కార్యక్రమాలతో పాటు స్వచ్ఛంద సేవ సంస్థలు కూడా సేవ కార్యక్రమంలో నిర్వహించడం గొప్ప విషయం అన్నారు ప్రస్తుతం హైదరాబాదులోని వివిధ డిగ్రీ కళాశాలలో అభ్యసిస్తున్న ఐదుగురు అంధ విద్యార్థులకు లాప్టాప్ లు పంపిణీ చేశారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు ఈ సేవ కార్యక్రమాలు విస్తరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు పసుమర్తి రంగారావు ముత్తినేని సురేష్ మాదిని నరసింహారావు చంద్రకాంత్ నవీన్ షేక్ రషీద్ కొంగర పురుషోత్తం, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జేసి విజయ పరంపరను కొనసాగించండి





- ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు..గుండాల కృష్ణ
-ఘనంగా ఆర్జేసి జూనియర్ కళాశాల ఫెయిర్ వెల్ డే వేడుకలు...

**ఖమ్మం/తల్లాడ జనవరి 27 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్ ప్రాంతంలో గల ఆర్జేసి డిగ్రీ కళాశాల గత 25 సంవత్సరాలు గా కొనసాగిస్తున్న విజయాల పరంపరను ప్రస్తుత విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు కూడా కొనసాగించాలని కళాశాల చైర్మన్, ప్రముఖ విద్యా వేత్త గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫెయిర్ వెల్ పార్టీ వేడుకలు శని వారం స్థానిక ఎం.బి. గార్డెన్స్ ఫంక్షన్ హాలులో ఉత్సాహ పూరిత వాతావరణం లో విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసం గా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం మంచి ఉద్దేశ్యం తో ప్రారంభించ బడిన ఆర్జేసి కళాశాల అనేక విజయాలు సాధించి%శీ%దని తెలిపారు.తమ కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులు గా, బ్యాంకర్లు గా ప్రభుత్వ ఉద్యోగులు గా, క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇది తమకు గర్వకారణం అని పేర్కొన్నారు.అదేవిదంగా వరుసగా రెండు సంవత్సరాల పాటు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. అంతే కాకుండా తమ కళాశాలలు సామాజిక కార్య క్రమాలలో కూడా అగ్రభాగాన ఉంటాయన్నారు. ఈ అంశాలకు అంకిత భావం, అనుభవం ఉన్న తమ అధ్యాపకులే కారణమన్నారు.విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు అని అన్నారు.పేదరికం, తెలివి చదువుకి అడ్డు కానే కాదు అన్నారు. నిరుపేద కుటుంబాలకు, తెలివి తక్కువ గా ఉన్న ఎంతోమంది విద్యార్థులు ఐఎఎస్ లుగా,ఇతర ఉన్నత అధికారులు గా ఎంతో మంది విద్యార్థులు స్థిర పడ్డారని తెలిపారు.దీనికి పట్టుదల తో కూడిన కృషే కారణమని తెలిపారు. ప్రస్తుత సంవత్సర%శీ%విద్యార్థులు కూడా ఆ ఒరవడి ని కొనసాగించి జీవితంలో స్థిర పడి తల్లిదండ్రుల కలలు నెరవేర్చే వారీగా తయారు కావాలని సూచించారు. విద్యార్థులు చదువుకునేందుకు తన సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు.అనంతరం ఈ విద్యా సంవత్సరం పలు విభాగాలలో గెలుపొందిన పలువురు విద్యార్థులకు,తెలుగు అధ్యాపకులు నరేష్ ఆధ్వర్యం లో తెలుగులో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్జేసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి,ఇంచార్జీ టి.ఉపేందర్ ,డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య, కళాశాల ఇంచార్జీ వెంకటరెడ్డి లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.




# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ కోల్ ఇండియా వేతనాలు అమలు పరచండి

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ కి వినతిపత్రం.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 27/అక్షరం న్యూస్:** గోదావరిఖనిలో రామగుండం శాసనసభ్యుడు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ రాజేందర్,జిఎల్బికేఎస్ ఆర్ జీ వన్ కార్యదర్శి ఎస్ ప్రసాద్,కే సంపత్ పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలకు పైగా వేజ్ బోర్డులో ఒప్పందం జరిగినప్పటికీ కోలిండియా వేతనాలను సింగరేణి యాజమాన్యం అమలు పరచడం లేదు.బొగ్గు పరిశ్రమలో చేసుకున్న ఒప్పందాలను సైతం సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నది.కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ,వేతనాల పెంపు తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని రామగుండం శాసనసభ్యుడు మక్కాన్సింగ్ ని కోరారు.



# మాఘ అమావాస్య జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలను కల్పిస్తాం...





- రాజన్న ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ/ జనవరి - 27 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఫిబ్రవరి 9న జరిగే మాఘ అమావాస్య జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలను కల్పిస్తామని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ చెప్పారు. శనివారం ఆలయ ధర్మకర్తల మండలి సమావేశ మందిరంలో జడ్పీ చైర్ పర్సన్ అరుణా రాఘవరెడ్డి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది.
జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ అధికారులు తగిన బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఆమె కోరారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్య గౌడ్, ఆర్డిఓ మధుసూదన్, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సర్పంచ్ కోక్కుల భారతనర్సయ్య, ఎంపిడిఓ రామకృష్ణ, ఎస్ ఐ.ఆంజనేయులు, డిప్యూటీ తాసిల్దార్ సత్య నారాయణ, సూపరిండెంట్, శ్రీరాములు, ఆలయ ఇన్చార్జి నరేందర్, ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి,అర్చకులు తీరున హరికృష్ణ,లక్ష్మణ్,జూనియర్ అసిస్టెంట్ దేవయ్య, కమలాకర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి పోన్నం ప్రభాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పై కాంగ్రెస్ నాయకుల అగ్రహం.



కరీంనగర్/సైదాపూర్,జనవరి27(అక్షరం న్యూస్):రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని కాంగ్రెస్ మండల నాయకులు సతీష్ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెసు నాయకులు మాట్లాడుతూ... మంత్రి పొన్నం ఏ జిల్లా మంత్రి సిద్ధిపేట, వరంగల్,కరీంనగర్ కా అని మాజీ ఎమ్మెల్యే ప్రశ్నించటం సిగ్గుచేటని మంత్రి అంటే రాష్ట్రానికి మంత్రిని గుర్తు చేశారు.బీసీ వ్యక్తి మంత్రిగా కావడం ఇష్టం లేకనే మంత్రి పొన్నం పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని,మంత్రిని విమర్శిస్తే ఊరుకునేదే లేదన్నారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఓటమిని తట్టుకోలేకనే మంత్రిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దొంత సుధాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, జిల్లా సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, ఉసకోయిల రాఘవులు,జిల్లా అధికార ప్రతినిధి మేకల రవీందర్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు దస్తగిరి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మగాని రాజు,వెన్నంపల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ సారబుడ్ల రాజిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లంకదాసరి అరుణ మల్లయ్య,చాంద్ పాషా,మాజీ వైస్ ఎంపీపీ కొత్త మల్లారెడ్డి,మాజీ ఎంపీటీసీ పర్కాల రమేష్,అనగొని శ్రీనివాస్,గొల్లపల్లి యాదగిరి, వెల్ది రాజు,క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన ఆటో డ్రైవర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** రామగుండం ఒకటో డివిజన్ టెంపుల్ రోడ్ ముందు నివసించే ఆటో డ్రైవర్ శెట్టి గణేష్ ట్రైన్ ప్రయాణంలో గాయపడిన విషయం తెలియగానే శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ పరామర్శించారు. వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చిన రామగుండం మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అధ్యక్షులు మాజీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## పుట్టినరోజు సందర్భంగా ఉచితంగా ఎగ్జామ్ పాడ్స్ పెన్స్ పంపిణీ





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 27 అక్షరం న్యూస్ :** రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన భవాని ఎలక్ట్రికల్స్ ఇంజనీరింగ్ వర్క్స్ యజమాని రాజమణి-సదానందం ల చిన్నకుమారుడైన శివశ్రీవర్ధన్ తన పుట్టినరోజు వేడుకలకు దుబారా ఖర్చు చేయకుండా పేద విద్యార్థులకు సహాయపడాలని శనివారం కల్వచర్ల, నాగెపల్లి, బేగంపేట, రామయ్యపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ, తొమ్మిదవ, ఎనిమిదవ తరగతి 150 మంది విద్యార్థిని విద్యార్థులకు సుమారు 15వేల ఖరీధుగల పరీక్ష ప్యాడులు, పెన్నులు అందచేయడం చేయడం జరిగింది.. అనంతరం తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ వెంకటరమణరెడ్డి, రామయ్యపల్లి సర్పంచ్ దేవునూరి.రజితశ్రీనివాస్,నాగెపల్లి సర్పంచ్ కొండవేన.ఓదలు,ఎంపీటీసీ తీగల.సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొద్ద బాపు, ఎల్లె.రామ్మూర్తి, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణరెడ్డి, మాజీ సర్పంచ్ ఎరుకల.బాబురావ్, నాయకులు కొలిపాక సారయ్య, అద్దూరి ప్రవీణ్,అద్దూరి శ్రీకాంత్,నాడెం.శ్రీను,కొండవేన.ప్రభాకర్,వేము కనకయ్య,ముచ్చకుర్తి శ్రీనివాస్,సందెల. కుమార్,గంధం.రమేష్,కండె.సాయి సంజయ్ వర్మ,దనాల.మైకేల్,బిరుదు.సనత్,శివశ్రీవర్ధన్ మిత్రబృందం పాల్గొన్నారు

## సొసైటీ సీఈవోను తొలగించండి

- డిసివోకు డైరెక్టర్ల వినతి ..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 27 (అక్షరంన్యూస్) ఖమ్మం:** బ్రాహ్మణపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం డైరెక్టర్లు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న సొసైటీ సీఈవో నాగరాజును -తొలగించాలని జిల్లా సహకార అధికారి విజయకుమారికి శనివారం వినతి పత్రం సమర్పించారు. మొత్తం 11 మంది డైరెక్టర్లు ఉండగా అరుగురు డైరెక్టర్లు వినతి పత్రం సమర్పించారు. సొసైటీ మహాజన సభలు నిర్వహించకుండా ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తూ సొసైటీ డబ్బులు దుర్వినియోగం చేస్తున్నాడని వినతి పత్రంలో పేర్కొన్నాడు. తొమ్మిది కోట్ల వరకు లావాదేవీలు కలిగిన సొసైటీలో సంఘ సభ్యులకు సొసైటీ డైరెక్టర్లకు తెలియకుండా ఇష్టం వచ్చిన రీతిలో బిల్లులు పెడుతూ కొంత మంది సభ్యులకు అసలు సమాచారమే ఇవ్వకుండా సహకార సంఘాన్ని నష్ట పరుస్తున్నారని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. 17 డిసెంబరు 2022న వచ్చిన జీవో నెం. 44 ప్రకారం అతనిని అనర్హుడిగా ప్రకటించి తొలగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సొసైటీ -వైస్ ఛైర్మన్ జి. రాఘవరావు, డైరెక్టర్లు పార్వతి, అచ్చయ్య, తోట వెంకటేశ్వర్లు, ఎనుగు సుధాకర్రావు, కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

## మల్లన్న సాగర నీటి విడుదలపై చింతల చెరువు భూమి ముంపు బాధితుల ఆందోళన

- నీటిని ఆపు చేయాలని తహశీల్దార్‌కు ఫిర్యాదు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-27(అక్షరం న్యూస్):** మల్లన్న సాగర్ ద్వారా ముస్తాబాద్ మండలం చీకోడ్ చింతల చెరువు లోకి నీటిని విడుదల చేయడం తో .చెరువులో పట్టా కలిగి సాగు చేసుకునే రైతులు.చెరువులో నీటిని ఆయకట్టు కిందికి వదిలి పెట్టాలని.నష్టపోయిన మా భూముల కు పరిహారం లేదా వేరే వద్ద పొడు భూములు చూపెట్టే దాకా నీటి విడుదల నిలుపుదల చేయాలని శనివారం ముంపు బాధిత రైతులు ముస్తాబాద్ తరలి వెళ్లి స్థానిక తహశీల్దార్ కు వినతి పత్రం అందచేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు లో భూమి ఉన్న రైతులు వేసుకునే పంట ద్వారా జీవనోపాధి పొందుతున్నామని.గత మూడు సంవత్సరాలు గా చెరువు ను నీటి తో నింపి.మా బ్రతుకులు రోడ్డున పడేసారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే దీనిపై అటు నీటి పారుదల. శాఖ అధికారులు. రెవెన్యూ అధికారులు స్పందించాలని లేని యెడల.సమస్య తీరేంతవరకు రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**శంకరపట్నం/కరీంనగర్/జనవరి 26(అక్షరం న్యూస్):** శంకరపట్నం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు శుక్రవారం ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ జోగినపల్లి అనుపమ జాతీయ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలాపించారు. ప్రభుత్వ కార్యాలయ పై అధికారులు,పాఠశాలలపై, గ్రామపంచాయతీ కార్యాలయాలపై సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమాల్లో కార్యాలయ సిబ్బంది,పోలీస్ అధికారులు ప్రజాప్రతినిధులు,విద్యార్థులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పల్లె పాపిరెడ్డి బూతు పురాణం వీడియో

- సోషల్ మీడియాలో హల్ చల్



**శంకరపట్నం/కరీంనగర్/జనవరి 27( అక్షరం న్యూస్):** కరీంనగర్ జిల్లా,శంకరపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతలపల్లి గ్రామ మాజీ సర్పంచ్,పల్లె పాపిరెడ్డి,బూతు పురాణం సోషల్ మీడియాలో హల్ చల్ చేల రేగుతుంది.ఈ వీడియో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సరిహద్దులు దాటింది.ఈ బూతు పురాణం వీడియో ప్రజాప్రతిని వర్గాల్లో నిరాశ కలిగించింది.చింతలపల్లి, గ్రామంలోని ట్రాక్టర్ అనే వాహనం, వెళ్ళుతుండగా వెనుక భాగములో నిలబడి మాజీ సర్పంచ్ పాపిరెడ్డి బూతు పురాణం వెళ్లగక్కిన సోషల్ మీడియాలో సంచలనం రేపుతుంది.మాజీ సర్పంచ్ రాయరాని పదజాలం సోషల్ మీడియాలో విడుదలైన వీడియోలో చక్కర్లు,కొడుతుంది. ఈ వీడియోను ఇదే గ్రామానికి చెందిన కొందరు యువకులు సోషల్ మీడియాకు విడుదల చేయడం పై పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇదే గ్రామానికి చెందిన పల్లె మనోహర్ రెడ్డి అనే యువకుడ్ని కూడా మాజీ సర్పంచి పల్లెపాపరెడ్డి,ఇతనీ కుమారుడైన పల్లె విజేందర్ రెడ్డిలు కలిసి పథకం ప్రకారంగా దాడి చేయడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.పాపిరెడ్డి,ఇతని కొడుకు విజయేందర్ రెడ్డిలు దాడి చేసిన మనోహర్ రెడ్డి అస్వస్థకు గురైనట్లు గ్రామములో ప్రచారం కొనసాగుతుంది.తండ్రి కొడుకులు కొట్టిన దెబ్బలకు మనోహర్ రెడ్డి అస్వస్థకు గురైనట్లు కూడా ప్రచారం కొనసాగుతుంది.భూమి వివాదం లో తలదూర్చిన మాజీ సర్పంచ్ పల్లె,పాపిరెడ్డి బూతు పురాణం గల వీడియో మారుమూల ప్రాంతాలలో చక్కర్లు కొడుతుంది.

## ఆకలితో ఉన్న అంటే చాలు దేవుడిలా ఆదుకుంటాడు మోటూరి మధు...!

**- నిరుపేద అట్టలు అమ్ముకునే నగేష్ అనే వ్యక్తికి నాలుగు చక్రాల బండి ఇచ్చి బ్రతుకు బరోసా ఇచ్చిన మన చారిటబుల్ ట్రస్ట్.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ/ జనవరి - 27 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన గట్టు నగేష్ అని అతను వీధుల చుట్టూ తిరిగి అట్టలు సేకరించి వాటితో వ్యాపారం చేసుకుంటు జీవనోపాధి గడుపుతున్నాడు. ఒక్కరోజు మన చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యాన్ని ఇతడు ఆరోగ్యం సహకరించడం లేదని సైకిల్ మీద కొంచెం కష్టం అవుతున్నది అట్టలు సేకరించి జమ చేసుకుని ఆటో కిరాయికి తీసుకుని వెళ్తే వచ్చిన సొమ్ము మొత్తం ఆటో కిరాయిలకు పోతుందని ప్రదేయ పడడం జరిగింది. అట్టల వ్యాపారం చేసుకోవడానికి మోటూరి మధు నీ నాలుగు చక్రాల బండి కొనిస్తే నాకు చాలా సులువు అవుతుంది అని సహాయం కోరాడు ఇతడి కష్టం చూసి ఇద్దరం మిత్రులం మోటూరి మధు అనేనేను మరియు మంచాల శ్రీకాంత్. ఇద్దరం కలిసి ఈ నాలుగు చక్రాల బండి కొనివ్వడం జరిగినది.

## ఉత్తమ ఎస్సైగా లక్ష్మారెడ్డి



**శంకర్ పట్నం/కరీంనగర్/జనవరి 26(అక్షరం న్యూస్):** కరీంనగర్ జిల్లా కమిషనరేట్ పరిధిలోని స్థానిక కేశవపట్నం పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న పాకాల లక్ష్మారెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.సేవలను గుర్తించి ఉత్తమ ఎస్సైగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.అధికారిగా ఎంపిక చేసి ఈ పత్రాన్ని అందజేశారు.

## వేములవాడ పట్టణ వ్యాపారులు , దుకాణదారులకు పోలీస్ శాఖ వారి సూచన...!

**- ప్రకటన విడుదల చేసిన డిఎస్పి నాగేంద్ర చారి**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ/ జనవరి - 27 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని వ్యాపారులు, దుకాణదారులు, హెూటల్లు, లాడ్జిలు, షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్వాహకులకు సూచించునది ఏమనగా భద్రతా చర్యల రీత్యా ప్రతి ఒక్కరూ తమ దుకాణము లేదా సంస్థ వద్ద విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా పోలీసు శాఖ పక్షాన సూచిస్తున్నాము. మూడు రోజుల వ్యవధిలో ప్రతి దుకాణదారు దుకాణం నుండి రోడ్డు కనిపించే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. యాత్రస్థలం అయినందువల్ల వేములవాడకు అపరిచిత వ్యక్తులు వచ్చే అవకాశం ఉన్నందున దొంగతనాలు ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అని గుర్తించాల్సిందిగా కోరుతున్నాం. పట్టణంలోని ఇండ్ల యజమానులు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని సహకరించాల్సిందిగా కోరుతున్నాం. సీసీ కెమెరాల ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాం. మీ శ్రేయస్సు కోరే. డిఎస్పి నాగేంద్ర చారి.

## గురుకుల జూనియర్ కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్ కుమార్**



**కొడకండ్ల,జనవరి27(అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర జనరల్ గురుకుల జూనియర్ కళాశాలలో 2023-2024 వ సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ విడుదల అయ్యిందని,ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను 31-01-2024 నుండి16-03-2024 వరకు కొరబడుచున్నవని కొడకండ్లలో ఉన్న తెలంగాణ రాష్ట్ర జనరల్ గురుకుల పాఠశాల మరియు కళాశాల యందు ఎంపీసి మరియు బైపీసీ గ్రూపులు ఇంగ్లీష్ మీడియంలో అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని టీఎస్ ఆర్ఎస్ మరియు బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్ కుమార్ కోరారు.

## మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే నాయిని తో పాల్గొన్న డాక్టర్ రామకృష్ణ



**హన్మకొండ జిల్లా /సుబేదారి /అక్షరం న్యూస్ :**ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాకర్స్ నీ కలిసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.ఈ సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ ఆస్పిరంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వాకర్స్ ని కలిసి వారితో వాకింగ్ లో పాల్గొన్నారు, ఎమ్మెల్యే ప్రజా సమస్యల మీద వాకర్స్ తో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ , డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మరియు పులి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.జిఏరియాలో ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణాపై సమీక్షా సమావేశం

**- ఆర్.జి.1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 27/అక్షరం న్యూస్:** ఆర్జీ-1 జియం కార్యలయం లో శనివారం ఆర్జీ-1 లోని అన్ని విభాగాల అధికారులతో జియం చింతల శ్రీనివాస్ ఉత్పత్తి,ఉత్పాదకత,బొగ్గు రవాణా,ఓవర్ బర్డెన్ తరలింపు,గనులలో అవసరమైన మేటిరియల్, రక్షణ,సివిల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా జియం మాట్లడుతూ ఫిబ్రవరి మాసంలో సాదించవలసిన బొగ్గు ఉత్పత్తి,బొగ్గు రవాణా,ఓవర్ బర్డెన్ తరలింపు వచ్చే నెల నిర్ధెశించిన బొగ్గు ఉత్పత్తి,రవాణా సాదించుటకు ప్రణాళికల గురించి అధికారులతో దిశా నిర్ధెశము చేశారు.ఈఆర్థిక సంవత్సరం ఆర్ జి 1 ఏరియాకు నిర్ధెశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని,ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల,ఓవర్ బర్డెన్ తరలింపు గురించి చర్చించారు.గనులలో తీసుకోవాల్సిన రక్షణ చర్యల గురించి దిశా నిర్దేశం చేశారు.నెలవారి సాధించాల్సిన ఉత్పత్తి,ఉత్పాదకత లక్ష్యాల గురించి విది విధానాలను అధికారులకు వివరించారు.బొగ్గు రవాణా సమయంలో తీసుకోవలసిన క్వాలిటీ,రక్షణ చర్యలను వివరించారు.జీడికే ఓసీ 5 నుండి బొగ్గు రవాణా,ఓవర్ బర్డెన్ తరలింపుకు సంబందించిన పనుల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు రాం మూర్తి,ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ,ఏజంట్ బి. సైదులు,జీడికే ఓసీ 5 పిఓ కె.చంద్ర శేఖర్,డిజీఎం సివిల్ నాగేశ్వర్ రావు,డిజీఎం ఏరియ వర్క్ షాప్ మదన మోహన్,డిజీఎం టిటిసి వెంకటరమణ,పర్చేస్ అధికారి శ్రీనివాస్,మేనేజర్స్ నెహ్రూ,రమేశ్ కుమార్,తిరుపతి,ఎస్.ఈ (ఈ,ఎం) దాసరి శ్రీనివాస్,సీనియర్ సెక్యురిటి అధికారి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొద్ది రోజుల్లో సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి

**- ఆందోళనలో ప్రథమ పౌరులు**




**ఓదెల/ పెద్దపల్లి జనవరి 27(అక్షరం న్యూస్):** దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు గ్రామాలు అభివృద్ధి చెందితేనే.. రాష్ట్రం.. దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది. ఆ అభివృద్ధిని ముందుకు నడిపించే రధసారధులైన సర్పంచులు.. ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారు. మరో కొద్ది రోజుల్లో తెలంగాణ సర్పంచుల పదవీకాలం ముగియనుంది. ఐదేళ్ల కాలంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు సర్పంచులు. దానికి లక్షల్లో బిల్లులు అయ్యాయి. ఇప్పుడు ఆ బిల్లులు అన్నీ పెండింగ్‌లో పడ్డాయి. సర్పంచులకు పదవి నుంచి దిగిపోయే చివరి క్షణంలోనూ ఆ పెండింగ్ బిల్లులు రాకపోవడంతో.. ఆందోళనలో పడ్డారు. ఫిబ్రవరి మొదటివారంతో సర్పంచుల పదవీకాలం ముగియనుంది. ఐదేళ్ల కాలంలో అభివృద్ధి పనులకు ఖర్చుచేసిన బిల్లులు లక్షల్లో పెండింగ్ లో ఉండడంతో పదవికాలం దగ్గర పడుతున్న కొద్దీ.. వారిలో టెంక్షన్ మొదలైంది. రావలసిన బిల్లుల కోసం ఎదురుచూస్తూ ఆందోళన, అయోమయంలో పడ్డారు. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొన్నట్టు తెలుస్తుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను జనాభా ప్రతిపాదికన వస్తాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఏడాదిన్నరగా అతీగతీ లేవు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులే గ్రామ పంచాయతీలకు దిక్కుగా నిలిచాయి. ఆ నిధులు సిబ్బంది జీతాలు, కరెంట్ బిల్లులకే సరిపోతు గ్రామాల్లో కొనుగోలు చేసిన ట్రాక్టర్ ఈఎంఐ, డీజిల్, మురుగు కాల్వల శుభ్రం, వీధిలైట్లు, వాటర్ పైపుల లీకేజీలు, రోడ్ల శుభ్రతకు సరిపోతున్నాయి.దీంతో పాటు గ్రామాల్లో సిసి రోడ్ల తోపాటు అనేక అభివృద్ధి పనులకు సొంత డబ్బులతో పాటు.. బయటినుంచి లక్షల్లో అప్పులు తెచ్చి పనులు చేశారు. ఇప్పుడు పదవీకాలం దగ్గర పడుతున్నకొద్దీ కొందరిలో ఆందోళన ఎక్కువతుంది. వడ్డీకి తెచ్చి గ్రామాభివృద్ధి కోసం పాటుపడితే బిల్లులు రాకపోవడంతో.. పలు ప్రాంతాల్లో పలువురు సర్పంచులు తనువులు చాలించారు.గతేడాది బిల్లుల కోసం సర్పంచులు పట్టుబట్టగా అసెంబ్లీ ఎన్నికలు రావడం.. వెంటనే ఎన్నికల కోడ్ విధించడటంతో.. బిల్లులకు బ్రేక్ పడింది. ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో సర్పంచ్లకు ఏంచేయాలో అర్ధం కావడం లేదు. మెజార్టీ పంచాయతీల సర్పంచులు బీఆర్ఎస్ పార్టీకి చెందినవారే కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోతున్నారు. ప్రభుత్వమే.. సహృదయంతో.. సర్పంచ్ ల పట్ల చొరవచూపి పెండింగ్ బిల్లులను విడుదల చెయ్యాలని కోరుతున్నారు.

# వైద్య సిబ్బంది నిర్వాకంతోనే తల్లి బిడ్డల మృతి

- ప్రభుత్వ వైద్యశాలపై అపనమ్మకాలను పెంచే ప్రమాదం ఉంది....
- మాత శిశు ఆరోగ్యకేంద్రంలో తల్లి, బిడ్డ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే
- మృతి చెందిన కుటుంబాన్నీ ఓదార్చిన ఎమ్మెల్యే : కూనంనేని



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జనవరి.27/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం పట్టణ రావవరం నందు గల ప్రభుత్వ మాత శిశు ఆరోగ్య కేంద్రంలో జనవరి 24న తల్లి ,బిడ్డల మృతికి కారణమైన విషాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. చింతాల సింధు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సంబంధిత అధికారులకు ఒక లేఖ ద్వారా తెలియజేశారు. 24వ తేదీ మంగళవారం నాడు పురిటి నొప్పులతో ప్రసవానికి వచ్చిన చింతాల సింధు (వయసు 23) మాత శిశు కేంద్రా వైద్య సహాయం అందించడంలో సిబ్బంది అలసత్వం వలన ప్రసవానంతరం తల్లి బిడ్డలు ఇద్దరు మరణించారని సాంబశివరావు ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో భద్రత భరోసా కల్పించడంలో వైద్య సిబ్బంది అలసత్వ ప్రదర్శిస్తున్నారని, ఈ సంఘటన ప్రజలలో ప్రభుత్వ వైద్యశాలపై అపనమ్మకాలను పెంచే ప్రమాదం ఉందని సాంబశివరావు పేర్కొన్నారు. పూర్తి వివరాలను కేంద్రంలోని డిఎంఇ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారికి తెలియజేసినప్పటికీ వారు ఇంతవరకు స్పందించకపోవడం పట్ల సాంబశివరావు తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టాలని, బాధిత కుటుంబానికి తగు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ వైద్యశాలలో ప్రసూతి కేంద్రాలపై ప్రజలలో విశ్వాసం, నమ్మకం పెరిగేలా తగిన చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం





**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:**-రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక అమలు చేసి తీరుతుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. వెల్గటూర్ మండలం తాళ్ళ కొత్తపేట గ్రామ నూతన పంచాయతీ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం చేసుకున్నందుకు ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని,వెల్గటూర్ మరియు ఎండపెల్లి మండలాలకు ఎప్పుడు ఏ అవసరం తన దృష్టికి తీసుకురావాలని,తన పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని,రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేసి తీరుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి,సర్పంచ్ లక్ష్మి ఎల్లయ్య,సతీష్ ఉప సర్పంచ్,ఎంపిటిసి రంగు తిరుపతి, ఎంపీపీ లక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు గోపికృష్ణ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.